

RNI NO. TELTEL/2014/61071

జన తెలంగాణ

తెలుగు దిన పత్రిక

PUBLISHED PROM:HYDARABAD,KARIMNAGAR,KAMMAM,V IZAYAWADA,KADAPA,THIRUPATHI

సంపుటి : 14 సంచిక :203 | గురువారం నవంబర్ 19, 2026 | ఎడిటర్ - ఆర్. చైతన్య | పేజీలు 8 | వెల-5

భారీగా తగ్గిన బంగారం



రూ.4 లక్షలు దాటిన కిలో వెండి ధర.

- ప్రస్తుతం రూ.1.70 లక్షల దిగువకు పతనం.
- అంతర్జాతీయంగా ఔన్సు వెండి 45.87 డాలర్లు.
- ఈ ఏడాది గరిష్ఠం 120 డాలర్లు.
- 60 శాతానికి పైగా తగ్గిన వెండి విలువ.



ఆర్థిక విపత్తు అంచున భారత్..

విదేశీ గడ్డ నుంచి రాహుల్ మరోసారి విమర్శలు

- భారత్ ఆర్థిక సంక్షోభం అంచున ఉంది.
- దేశంలో తీవ్ర నిరుద్యోగ సమస్య.
- విద్యా వ్యవస్థలో అనేక లోపాలు.
- యువతకు భవిష్యత్తుపై భరోసా లేదు.
- లక్షలాది మధ్యతరగతి యువతలో నిరాశ.
- ఎన్నికల సంఘం సాయంతోనే ఓటుచోరీ.



భారత్ ఆర్థిక సంక్షోభం వైపు పయనిస్తోందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ వ్యాఖ్యానించారు. అంతే కాకుండా దేశంలో విద్యా వ్యవస్థపై నెలకొన్న ఆందోళనలు, తీవ్ర నిరుద్యోగ సమస్య లను ప్రస్తావించారు. ప్రభుత్వం కాదన్నా.. మీడియా ఈ విషయాన్ని పక్కన పెట్టినా.. భారత్ ఆర్థిక విపత్తు అంచున ఉందనేది వాస్తవమన్నారు. 2లో

నష్టాల్లో స్టాక్ మార్కెట్లు

- సెన్సెక్స్ 500 పాయింట్లు పతనం.
- 82,031.81 వద్ద ముగిసిన సెన్సెక్స్.
- నిఫ్టీ 159 పాయింట్లు నష్టం.
- 25,277.95 వద్ద స్థిరపడిన నిఫ్టీ.



ఎస్సీ, ఎస్టీల సంక్షేమంలో ముందున్నాం

ఎస్సీ వర్గీకరణను అమలు చేసి చూపించాం
రాజకీయంగా అత్యధిక అవకాశాలు కల్పించాం
పార్లమెంటరీ కమిటీ సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



ఎస్సీ, ఎస్టీలకు తెలంగాణ ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యం కల్పిస్తోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. బుధవారం వీజ=ణ=ణ లో ఎస్సీ, ఎస్టీల సంక్షేమంపై పార్లమెంటరీ కమిటీ చైర్మన్ డాక్టర్ ఫగ్గన్ సింగ్ కులస్తే గారు, కమిటీ సభ్యులతో సమావేశమయ్యారు. ఎస్సీ, ఎస్టీ వర్గాలకు విద్య, ఉపాధి, ఆర్థిక, రాజకీయ రంగాల్లో సముచిత స్థానం కల్పిస్తున్నామని సీఎం కమిటీకి వివరించారు. శాసన సభ స్పీకర్ గా, మంత్రులుగా దళితులకు రాజకీయంగా సముచిత అవకాశం కల్పించామన్నారు. పబ్లిక్ సర్వీస్ కమిషన్ తో పాటు వివిధ కార్పొరేషన్లలో అనేక అవకాశాలు కల్పించామని తెలిపారు. వందేళ్ల చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ఉస్మానియా యూనివర్సిటీ వీసీగా దళితుడికి అవకాశం కల్పించామన్నారు. ఉస్మానియాతో పాటు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ, రాజీవ్ గాంధీ ఐఐటీ లలో ఎస్సీ, ఎస్టీలకు వీసీలుగా అవకాశాలు ఇచ్చామని వివరించారు.

కూటమి ఐక్యత శాశ్వతం కావాలి: చంద్రబాబు

– కూటమి ఐక్యత శాశ్వతంగా కొనసాగాలి.

- పాత్తు ధర్మాన్ని ప్రతి ఒక్కరూ పాటించాలి.
- కూటమి నేతలకు చంద్రబాబు దిశానిర్దేశం.
- ప్రతి ఎన్నికలో కూటమి విజయమే లక్ష్యం.
- 2024 కంటే ఎక్కువ ఓట్ల శాతం సాధించాలి.
- పంచాయతీ, పట్టణ ఎన్నికల్లో గెలుపే లక్ష్యం.



అమరావతి: స్థానిక ఎన్నికల్లో ప్రతి వార్డులోనూ కూటమి జెండా ఎగరాలని తెలుగుదేశం అధినేత చంద్రబాబు .. పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. తల్లి, చెల్లి వ్యక్తిత్వాన్ని కించపరిచే వారు రాజకీయాలకు అనర్హులని ఘాటుగా వ్యాఖ్యానించారు.

తెలంగాణలో 'సర్' గడువు మరోసారి పొడిగింపు



హైదరాబాద్: తెలంగాణలో 'సర్' గడువును ఎన్నికల సంఘం మరోసారి పొడిగించింది. డిసెంబర్ 10తో ముగియాల్సిన గడువును అదే నెల 22 వరకు పొడిగించినట్లు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి (సీఈవో) సుదర్శన్‌రెడ్డి తెలిపారు. ముసాయిదాలో పేరు లేని అర్హుల ఓటు నమోదు కోసం మరో అవకాశం కల్పిస్తున్నట్లు చెప్పారు. ఇప్పటికే రాష్ట్రంలో 'సర్' గడువును పలుమార్లు పొడిగించారు.

ఏపీలో లేని క్రాప్ హాలిడే తెలంగాణకు ఎందుకు?: కేటీఆర్

- పాలమూరు కరవుకు కాంగ్రెస్ ప్రభుత్వమే కారణం.
- కృష్ణా జలాల్లో తెలంగాణకు అన్యాయం.
- కేసీఆర్ హయాంలో 8 లక్షల ఎకరాలకు సాగునీరు.
- తుమ్మిళ్ల లిఫ్ట్‌తో ఆర్డీఎస్‌కు రక్షణ.



హైదరాబాద్: ఉమ్మడి పాలమూరు జిల్లాలో కరవుకు కాంగ్రెస్ పార్టీయే కారణమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. కృష్ణా జలాల విషయంలో తొలిసారి అన్యాయం చేశారన్నారు. గతంలో తుమ్మిళ్ల లిఫ్ట్‌ను కేసీఆర్ ఏర్పాటు చేసి ఆర్డీఎస్‌ను కాపాడారని చెప్పారు. తెలంగాణ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు."గతంలో నదీ జలాల విషయంలో అన్యాయం జరిగిందని కేసీఆర్ చాలా సార్లు చెప్పారు. నీళ్లు, నిధులు, నియామకాలు అనే నినాదంతో తెలంగాణ ఏర్పడింది. నీళ్ల విషయంలో రాష్ట్రానికి తీవ్ర అన్యాయం జరిగింది. బీఆర్ఎస్ హయాంలో పాలమూరు జిల్లాలో 8 లక్షల ఎకరాల ఆయకట్టుకు నీళ్లు అందించాం. కేసీఆర్ పాలనలో ఇతర జిల్లాల నుంచి అక్కడికి వలసలు వచ్చారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్ట్‌ను ఆపేందుకు కాంగ్రెస్ నేతలు కేసులు వేశారు. మేం అధికారంలో ఉన్నప్పుడు పెండింగ్ ప్రాజెక్ట్‌లను రన్నింగ్ ప్రాజెక్టులుగా మార్చాం. తెలంగాణకు ఉమ్మడి ఏపీ పాలకుల కంటే సీఎం రేవంత్‌రెడ్డి ఎక్కువగా నష్టం చేశారు. సాగర్ నుంచి నీళ్లు తీసుకుంటుంటే నల్గొండ జిల్లా మంత్రులు ఏం చేస్తున్నారు? ఏపీలో లేని క్రాప్ హాలిడే తెలంగాణకు ఎందుకు?ఏపీ ప్రభుత్వం నీళ్లు తీసుకుపోతుంటే రేవంత్‌రెడ్డి, ఉత్తమ్ ఏం చేస్తున్నారు?" అని కేటీఆర్ ప్రశ్నించారు.

తిరుపతిలో

5 వేల ఎకరాల్లో సెమీకండక్టర్ పార్క్:



శ్రీవారి ఆలయంలో నెయ్యికి 500 ఆవుల కొనుగోలు: ఈవో రవిచంద్ర



RN NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక
గురువారం నవంబర్ 19, 2026

సంపాదకీయం

తన కథ వెనక సోనియా రాజకీయ వ్యథ!

సోనియా గాంధీ తన ఆత్మకథ 'బిలాంగింగ్: ఎ జర్నీ ఆఫ్ లవ్'లో రాసింది పూర్తిగా రాజీవ్ గాంధీతో తన ప్రేమకథ అనుకుంటే పొరపాటే అవుతుంది. ఆమె రాసింది తన అత్తమ్మ, భర్త హత్యలకు గురైన విషాద గాథల గురించి అనుకుంటే తప్పుదోవ పట్టినట్లవుతుంది. ఆమె రాసింది 58 ఏళ్ల క్రితం ఇటలీ నుంచి పరాయిదేశంలో అడుగుపెట్టి, భారతదేశ ప్రజానీకంతో తానెలా మమేకమయిందీ చెప్పేందుకే సోనియా తన ఆత్మకథ వెలువరించారని అనుకుంటే అది కూడా పూర్తిగా సరైనది కాదు. 'బిలాంగింగ్'ను నిశితంగా చదివితే ఈ దేశ రాజకీయ జీవితంలోకి సంఘ్ పరివార్, బీజేపీ చొచ్చుకుపోవడం దేశానికి ఏ విధంగా తీరని నష్టం చేస్తుందో చెప్పడానికే ఆమె ప్రధానంగా తన ఆత్మకథను ఉద్దేశించినట్టు కనిపిస్తోంది. వందేళ్లకు పైగా చరిత్ర గల సంఘ్ పరివార్ మూలాలు, ఆలోచనా విధానం, ఆయా సందర్భాల్లో ఈ దేశ రాజకీయాలను ప్రభావితం చేసిన తీరును వివరిస్తూ ఆరెస్సెస్--బీజేపీలపై ఆమె ఒక సైద్ధాంతిక సమర శంఖారావం చేశారు.

తన ఆత్మకథలో 147 సార్లు ఆరెస్సెస్, జనసంఘ్, బీజేపీల గురించి ప్రస్తావించిన సోనియా వాటి మూలాలపై దాడి చేసేందుకే ప్రయత్నించారు. తాను ఇండియా రాక పూర్వం ఆరెసట?స్స్ చరిత్రనూ ఆమె వివరించారు. 1925లో ఏర్పడిన రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్... రాజ్యాంగం ప్రవచించిన లౌకికవాదం, సమానత్వం, బహుళత్వ సిద్ధాంతాలను పక్కనపెట్టి ముస్లింలు, క్రైస్తవులు వంటి మైనారిటీ మతస్థులను ద్వితీయశ్రేణి పౌరులుగా మార్చే హిందూ రాష్ట్ర స్థాపనే ప్రధాన లక్ష్యంగా పనిచేస్తోందని విశ్లేషించారు. ఈ ఆధిపత్య భావజాలమే తర్వాతి కాలంలో భారతీయ జనతా పార్టీ రాజకీయ అజెండాగా మారిందని వివరించారు. స్వాతంత్ర్య సమరంలో సంఘ్ పాత్ర ఏమీ లేదని, కాంగ్రెస్ స్వాతంత్ర్య సమరయోధులు బ్రిటిష్ పాలకుల దాడులు, కారాగార శిక్షలను అనుభవిస్తున్న సమయంలో, వినాయక్ దామోదర్ సావర్కర్ వంటి ఆరెస్సెస్ సీనియర్ సిద్ధాంతకర్తలు తమకు క్షమాభిక్ష ప్రసాదించాలని వేడుకుంటూ బ్రిటిష్ వలసపాలకులతో కుమ్మక్కయ్యారని సోనియా రాశారు. సంఘ్ ప్రధాన సిద్ధాంతకర్తలు హిట్లర్‌ను, మైనారిటీల పట్ల ఆయన అనుసరించిన విధానాలను ప్రశంసించారని సోనియా తెలిపారు. తమ ప్రణాళికకు కాంగ్రెస్, దాని విలువలే ప్రధాన అడ్డంకిగా ఆరెస్సెస్ ఎప్పుడూ భావించిందని ఆమె పేర్కొన్నారు. దేశ పాలనాధికారాలు సంఘ్ పరివార్ చేతుల్లోకి వెళితే సంఘ్ విభజన వాద, తిరోగమన, నిరంకుశ సిద్ధాంతాలు దేశ ఐక్యతకు ముప్పు చేస్తాయని కాంగ్రెస్ ఎప్పుడూ గట్టిగా నమ్ముతూ వచ్చిందని సోనియా తెలిపారు.

ఇందిర పాలనకు వ్యతిరేకంగా ప్రతిపక్షాలను సంఘటితం చేసిన జయప్రకాశ్ నారాయణ్‌ను ఆరెస్సెస్ ఒక ప్రధాన పావుగా వాడుకున్నదని, ఆయన వారి ఎత్తుగడలకు ఉపయోగపడుతున్నారని ఇందిరాగాంధీ తీవ్రంగా ఆందోళన చెందినట్లు సోనియా తన ఆత్మకథలో వెల్లడించారు. మితవాద, మతతత్వ శక్తులతో చేతులు కలపడం కాంగ్రెస్ సిద్ధాంతాలకు ద్రోహం చేయడమేనని ఇందిర విశ్వసించారని సోనియా అన్నారు. జర్మనీలోని నాజీల 'బ్రౌన్ షర్ట్' ఉద్యమంతో ఆరెస్సెస్ పెరుగుదలను ఇందిర పోల్చినట్లు తెలిపారు. 'నేను రాజీనామా చేస్తే కాంగ్రెస్ ముక్కలైపోతుంది, ఆరెస్సెస్ తన లక్ష్యాన్ని సాధించుకుంటుంది. ఆ సంస్థ చరిత్ర నాకు తెలుసు. వారు ఏదైనా చేయగలరు. దేశాన్ని విధ్వంసం చేస్తారు' అని రాజీవ్‌కు ఇందిరాగాంధీ చెప్పినట్లు సోనియా తన ఆత్మకథలో తెలిపారు. ఎమర్జెన్సీ తర్వాత జనతా ప్రభుత్వంలో జనసంఘ్ కీలక పాత్ర పోషించిందని, అయితే ఆరెస్సెస్ సభ్యత్వాలకు రాజీనామా చేయాలని లౌకికవాదులు డిమాండ్ చేయడంతో వాజపేయి, ఆడ్వాణీ తమ మంత్రిపదవులకు రాజీనామా చేసిన వైనాన్ని కూడా సోనియా వివరించారు. 1984 లో ఢిల్లీలో సిక్కుల ఊచకోతలో ఆరెస్సెస్ కూడా పాల్గొన్నదని ఆమె వెల్లడించారు. మత కల్లోలాలను, హింసాకాండను నివారించేందుకు కాంగ్రెస్ రెండుసార్లు బిల్లులను తీసుకువచ్చినప్పటికీ బీజేపీ, ఆరెస్సెస్ వ్యతిరేకించాయని విమర్శించారు. మహాత్మాగాంధీ కలలు కన్న రామరాజ్యాన్ని రాజీవ్ గాంధీ స్థాపించాలనుకుంటే ఆరెస్సెస్ విషపూరిత ప్రచారంతో దాన్ని అడ్డుకున్నదని చెప్పారు. ఆడ్వాణీ రథయాత్ర, బాబ్రీమసీదు కట్టడం కూల్చివేత, గుజరాత్‌లో మారణకాండ గురించి ఆమె వివరంగా ప్రస్తావించి సంఘ్ పరివార్, బీజేపీలను దుయ్యబట్టారు. అన్నాహజారే అవినీతి వ్యతిరేక ఉద్యమం వెనుక కూడా సంఘ్ పరివార్ హస్తం ఉన్నదని అన్నారు. బీజేపీ, ఆరెస్సెస్ వంటి మతోన్మాద శక్తులను ఎదుర్కొనేందుకే తాను కాంగ్రెస్ అధ్యక్ష పదవి చేపట్టానని ఆమె తేల్చి చెప్పారు. సోనియా అక్షరాల్లోని తీవ్రతను చూసి ఆమె పుస్తకాన్ని ప్రచురించేందుకు పెంగ్విన్ ప్రచురణ సంస్థ వెనుకాడినట్లు స్పష్టమవుతోంది.

ఇంకా సంఘ్, బీజేపీలపై సోనియా చేసిన విమర్శలు అన్నీ ఇన్నీ కావు. దశాబ్దాలుగా ఆరెస్సెస్ సాగిస్తున్న విషపూరిత ప్రచారం సోషల్ మీడియా రాకతో మరింత వేగవంతమైందని, ఏఐ, డీప్‌ఫేక్‌ల ద్వారా తప్పుడు సమాచారం వ్యాప్తి చెందుతోందని, దేశ సామాజిక సమగ్రత తీవ్ర ప్రమాదంలో పడిందని సోనియా భావిస్తున్నారు. మైనారిటీలపై ద్వేషాన్ని పెంచి, సమాజంలోని పేదలు, అణగారిన వర్గాల ప్రయోజనాలను పణంగా పెట్టి సంపన్నుల ప్రయోజనాలను కాపాడే విధానాలను అవలంబిస్తున్నారని సోనియా విమర్శించారు. పాఠ్యపుస్తకాలను మార్చడం నుంచి విశ్వవిద్యాలయాల ఉపకులపతుల నియామకాల వరకు, ఆరెస్సెస్ దాదాపు అన్ని ఉన్నత విద్యాసంస్థలను తన సైద్ధాంతిక నియంత్రణలోకి తీసుకున్నదని, దీనివల్ల విద్యా వ్యవస్థకు తీరని నష్టం జరుగుతోందని సోనియా చెప్పారు.

చివరకు తాను, మోదీ పూర్తిగా భిన్నమైన సైద్ధాంతిక ప్రపంచాల నుంచి ఎలా వచ్చామో కూడా సోనియా తెలిపారు. 'ఈ దేశం గురించి మోదీకి ఉన్న భావనకు, నాకు ఉన్న భావనకు మధ్య చాలా తేడా ఉన్నది. భారతదేశం గురించి నేను నేర్చుకున్నదంతా మా కుటుంబ సభ్యుల నుంచి, వారు చేసిన త్యాగాల నుంచి, అనేక జాతులు, సంస్కృతులు, భాషలు, విశ్వాసాలను గౌరవిస్తూ అందరికీ స్వేచ్ఛ, సమానత్వం అనే సూత్రాలపై నిలిచిన దేశం పట్ల వారికి ఉన్న విశ్వాసం నుంచి వచ్చింది. నరేంద్ర మోదీకి సంబంధించిన భారతదేశ భావన ఆరెస్సెస్ సిద్ధాంతకర్తల ఆలోచనల నుంచి, మతం, సంస్కృతి అన్నింటికంటే ఉన్నతమైనవని భావించే మౌలికవాదం నుంచి రూపుదిద్దుకున్నది' అంటూ 'ఆయన తాను ఆశిస్తున్న భారతదేశం కోసం పోరాడుతున్నారు, నేను ఆధిపత్యానికి వ్యతిరేకమైన, సమ్మిళితత్వం, లౌకికవాదం, సామాజిక న్యాయానికి కట్టుబడిన భారతదేశం కోసం పోరాడుతున్నాను' అని సోనియా చెప్పారు. హిందూమతంలోని సమ్మిళితత్వం అనే ప్రధాన ఆదర్శం 'ఏకం సత్ విప్రా బహుధా వదంతి' అనే వేదమంత్రంలో సంక్షిప్తంగా వ్యక్తమవుతుందని ఆమె సంఘ్ పరివార్‌కే పాఠం బోధించారు.

కొన్ని దశాబ్దాల క్రితం ఇండియాలో అడుగుపెట్టిన ఒక విదేశీ మహిళ ఆరెసట?స్స్, బీజేపీలపై ప్రయోగించిన ఆయుధమే సోనియా ఆత్మకథ. స్పష్టంగా ఇది కాంగ్రెస్ పార్టీ దృక్పథం. ఇప్పటికే 2 లక్షలకు పైగా కాపీలు అమ్ముడుపోయిన ఈ పుస్తకం ఇతర భారతీయ భాషల్లో కూడా వచ్చే అవకాశాలున్నాయి. అయితే సోనియా రాసినట్లు కాంగ్రెస్ పార్టీని ఆరెస్సెస్ పూర్తిగా ద్వేషించిందా అన్నది చర్చనీయాంశం. నిజానికి ఇందిరాగాంధీ ఎమర్జెన్సీలో ఆరెస్సెస్‌ను నిషేధించినప్పటికీ బాలాసాహెబ్ దేవరస్ వంటి సంఘ్ అగ్రనేతలు జాతీయవాద కారణాలతో ఇందిరాగాంధీని ప్రశంసించారనడానికి దాఖలాలు లేకపోలేదు. 1980ల్లో ఇందిర హిందూ కేంద్రీకృత వైఖరిని అధికంగా అవలంబించారని, సంఘ్ ప్రముఖులతో ప్రైవేట్‌గా చర్చలు జరిపారని, ఎన్నికల్లో ప్రయోజనం పొందారని కాంగ్రెస్ రాజకీయాలను కొన్ని దశాబ్దాలుగా అధ్యయనం చేస్తోన్న ప్రముఖ జర్నలిస్టు నీరజా చౌదరి 'హౌ ప్రైమ్ మినిస్టర్స్ డిసైడ్' అన్న తన పుస్తకంలో పేర్కొన్నారు. వాజపేయిని కూడా విస్మరించి ఇందిరకు ప్రాధాన్యమిచ్చారని ఆమె తెలిపారు. ఇందిర తర్వాత ప్రధాని అయిన రాజీవ్ గాంధీ కూడా దేవరస్‌తో రహస్య చర్చలు జరిపారని ఆమె వెల్లడించారు.

కొద్ది రోజుల క్రితం మాలినీ భట్టాచార్జీ అనే సీనియర్ రచయిత్రి రాసిన 'స్వయం సేవక్' అనే ఆసక్తికరమైన పుస్తకం విడుదలయ్యింది. ఆరెస్సెస్ సర్ సంఘ్ చాలక్ మోహన్ భాగవత్ ఆ పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఆరెస్సెస్ కోసం తమ జీవితాలను త్యాగం చేసిన పది మంది స్వయం సేవకుల జీవిత చరిత్రలను ఆమె ఆ పుస్తకంలో పొందుపరిచారు. వ్యక్తిత్వ నిర్మాణానికే సంఘ్ ప్రాధాన్యమిస్తుందని ఆ పదిమంది స్వయం సేవకులు ముక్తకంఠంతో చెప్పారని మాలిని తెలిపారు. ఈ పదిమందిలో ఒకరు ఆరెస్సెస్‌పై తొలి నిషేధం ఎత్తివేసిన రోజుల్లో జరిగిన ఒక సంఘటనను వివరించారు. ప్రచారక్‌ల బైఠక్ (సమావేశం) నొకదానికి హాజరైన వారిలో అటల్ బిహారీ వాజ్‌పేయి కూడా ఉన్నారు. ఆ సమావేశంలో గోల్వాల్కర్‌ను 'అధికారం వల్ల మనం అవినీతికి లోనుకాకుండా ఎలా చూసుకోవాలి?' అని వాజపేయి ప్రశ్నించారు. 'మన ఆధ్యాత్మిక పునాదిని కాపాడుకున్నంతకాలం, మనం అవినీతికి గురయ్యే అవకాశం చాలా తక్కువ. అదే కీలకం. మన మౌలిక విలువలను కాపాడుకోవడంలో నిరంతరం అప్రమత్తంగా ఉండాలి' అని గోల్వాల్కర్ చాలా సరళంగా సమాధానం ఇచ్చారు.

ఎడిటర్ చైతన్య

కూటమి ఐక్యత శాశ్వతం కావాలి: చంద్రబాబు

మొదటిపేజీ తరువాయి

వ్యక్తిత్వం లేని వారు చెల్లని అగౌరపరిచేలా వ్యవహరిస్తూ రాజకీయ ముసుగులో తిరుగుతున్నారని ధ్వజమెత్తారు. ప్రజలకు వాస్తవాలను వివరించి ప్రతి ఎన్నికలోనూ కూటమి విజయమే లక్ష్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. పంచాయతీ, రెండో దశ పట్టణ ఎన్నికల్లోనూ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని చంద్రబాబు స్పష్టం చేశారు.

తెలుగుదేశం నేతలతో నిర్వహించిన టెలికాన్ఫరెన్స్‌లో ఎన్నికల వ్యూహంపై చర్చించారు. కూటమి ఐక్యత శాశ్వతంగా కొనసాగాలని, పొత్తు ధర్మాన్ని ప్రతి ఒక్కరూ పాటించాలని స్పష్టం చేశారు. 2024 ఎన్నికల్లో వచ్చిన ఓట్ల శాతం కంటే ఈసారి గణనీయంగా పెరగాలని లక్ష్యంగా పెట్టుకోవాలన్నారు. ఒక్క వార్డులో ఓడినా అందుకు గల కారణాలను విశ్లేషిస్తానని హెచ్చరించారు. గ్రామాలు, నియోజకవర్గాల్లో కూటమి పార్టీల మధ్య సమన్వయాన్ని పరిశీలించి తదుపరి నిర్ణయాలు తీసుకుంటామని చంద్రబాబు తేల్చి చెప్పారు.

అమరావతి: స్థానిక ఎన్నికల్లో ప్రతి వార్డులోనూ కూటమి జెండా ఎగరాలని తెలుగుదేశం అధినేత చంద్రబాబు .. పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. తల్లి, చెల్లి వ్యక్తిత్వాన్ని కించపరిచే వారు రాజకీయాలకు అనర్హులని ఘాటుగా వ్యాఖ్యానించారు. వ్యక్తిత్వం లేని వారు చెల్లని అగౌరపరిచేలా వ్యవహరిస్తూ రాజకీయ ముసుగులో తిరుగుతున్నారని ధ్వజమెత్తారు. ప్రజలకు వాస్తవాలను వివరించి ప్రతి ఎన్నికలోనూ కూటమి విజయమే లక్ష్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. పంచాయతీ, రెండో దశ పట్టణ ఎన్నికల్లోనూ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని చంద్రబాబు స్పష్టం చేశారు.

తిరుపతిలో

5 వేల ఎకరాల్లో సెమీకండక్టర్ పార్క్:

మొదటిపేజీ తరువాయి

అమరావతి: సెమీకండక్టర్ల తయారీ పరిశ్రమకు ఆంధ్రప్రదేశ్‌ను ప్రధాన కేంద్రంగా తీర్చిదిద్దుతామని ఐటీ మంత్రి నారా లోకేశ్ ప్రకటించారు. చిప్‌ల తయారీ నుంచి ప్యాకేజింగ్ వరకు ఏపీని గ్లోబల్ హబ్‌గా మారుస్తామని తెలిపారు. సిలికాన్ ఫ్యాబ్‌లకు కేంద్రం, రాష్ట్రం కలిపి 80 శాతం పెట్టుబడి రాయితీ కల్పిస్తాయన్నారు. డిస్‌ప్లే, కాంపౌండ్ సెమీకండక్టర్ ఫ్యాబ్‌లకు 70 శాతం వరకు ప్రోత్సాహకాలు ఇస్తామని తెలిపారు. ఇందుకోసం సెమీకండక్టర్ పాలసీని రెండో దశ ఇండియా సెమీకండక్టర్ మిషన్‌కు అనుగుణంగా సవరించామన్నారు. తిరుపతిలో 5 వేల ఎకరాల్లో ప్రత్యేక సెమీకండక్టర్ పార్క్ ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. పరిశ్రమలకు అవసరమైన మౌలిక వసతులు, సింగిల్ విండో అనుమతులు కల్పిస్తామని చెప్పారు. పరిశోధన, ఆవిష్కరణలతో పాటు యువతకు ప్రత్యేక శిక్షణ అందిస్తామన్నారు. శిక్షణ పొందే ఒక్కో అభ్యర్థికి నెలకు రూ.10 వేల ప్రోత్సాహకం ఇస్తామని ప్రకటించారు. భారత్ తన చిప్‌లను ఆంధ్రప్రదేశ్‌లోనే తయారు చేసే స్థాయికి రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడమే లక్ష్యమని లోకేశ్ స్పష్టం చేశారు.

'అక్వాన్' తీవ్ర తుపాను.. రానున్న 48 గంటలు అత్యంత కీలకం: మంత్రి అనిత

మొదటిపేజీ తరువాయి

అమరావతి: బంగాళాఖాతంలో ఏర్పడిన 'అక్వాన్' తీవ్ర తుపాను గా బలపడటంతో రాష్ట్ర యంత్రాంగాన్ని ఏపీ ప్రభుత్వం అప్రమత్తం చేసింది. అధికారులతో హోంమంత్రి అనిత సమీక్ష నిర్వహించారు. రానున్న 48 గంటలు అత్యంత కీలకమని చెప్పారు. ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. సహాయక చర్యల కోసం 13 ఎన్డీఆర్ఎఫ్, 11 ఎస్డీఆర్ఎఫ్ బృందాలతో పాటు స్థానిక అగ్నిమాపక సిబ్బందిని సిద్ధంగా ఉంచినట్లు అనిత తెలిపారు. తీర ప్రాంత ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటకు రావొద్దని సూచించారు. అధికారులు తెలిపిన వెంటనే లోతట్టు ప్రాంతాల ప్రజలు పునరావాస కేంద్రాలకు వెళ్లాలన్నారు. వర్షాలు, ఈదురుగాలుల దృష్ట్యా వ్యవసాయ పనుల్లో రైతులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని మంత్రి కోరారు.

తుపానుపై అధికారిక హెచ్చరికలను మాత్రమే నమ్మాలని, వదంతులను పట్టించుకోవద్దని సూచించారు. కూలిన విద్యుత్ స్తంభాలు, తెగిపడిన వైర్లకు దూరంగా ఉండాలన్నారు. అన్ని జిల్లా, మండల కేంద్రాల్లో కంట్రోల్ రూమ్‌లు 24 గంటలూ పనిచేయాలని ఆదేశించారు. అత్యవసర సహాయం కోసం 112, 1070, 18004250101 టోల్ ఫ్రీ నంబర్లను సంప్రదించాలని సూచించారు. విద్యుత్ అంతరాయం, చెట్లు కూలడం, వరదలు సహా ఇతర సమస్యలను 9552300009 మనమిత్ర వాట్సప్ నంబర్‌కు వెంటనే తెలియజేయాలని కోరారు. ఏ అవసరం వచ్చినా స్థానిక అధికారులను సంప్రదించాలని ప్రజలకు అనిత విజ్ఞప్తి చేశారు.

ఎస్సీ, ఎస్టీల

సంక్షేమంలో ముందున్నాం

అర్హత, అవకాశం ఉన్న ప్రతీచోట ఎస్సీ, ఎస్టీలకు స్థానం కల్పించామని గుర్తు చేశారు. రాష్ట్రంలో ఇందిరమ్మ ఇండ్ల మంజూరు విషయంలోనూ వారినే ప్రాధాన్యతగా తీసుకున్నామని వివరించారు. సీఎంఆర్ఎఫ్, ఆరోగ్యశ్రీ నిధులకు సంబంధించి 50 శాతం పైగా ఎస్సీ, ఎస్టీల కోసం ఖర్చు చేస్తున్నట్లు సీఎం తెలిపారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ఎస్సీ వర్గీకరణను అమలు చేసిన తొలి రాష్ట్రం తెలంగాణ అని గుర్తు చేశారు. వర్గీకరణ అమలు చేయడం, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటుపై ముఖ్యమంత్రిని కమిటీ సభ్యులు అభినందించారు. ఈ సమావేశంలో ఎంపీలు మల్లు రవి, చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే శ్రీగణేశ్, కమిటీ సభ్యులు తాహీర్ గావ్, హరీశ్చంద్ర మీనా, అనిల్ ఫిరోజియా, అరుణ్ కుమార్, ప్రసాద రావు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

శ్రీవారి ఆలయంలో నెయ్యికి 500 ఆవుల కొనుగోలు: ఈవో రవిచంద్ర

మొదటిపేజీ తరువాయి

తిరుపతి: తిరుమలలో తితిదే స్పెసిఫైడ్ అథారిటీ సమావేశం ముగిసింది. ఇందులో భాగంగా తీసుకున్న నిర్ణయాలను ఈవో రవిచంద్ర వెల్లడించారు. డిసెంబరు 20 నుంచి 29 వరకు వైకుంఠ ద్వార దర్శనాలకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. గతేడాది 7.45 లక్షల మంది వైకుంఠ ద్వార దర్శనం చేసుకున్నారని, గతేడాది కంటే ఈసారి అదనంగా 51 వేల మంది దర్శనం చేసుకునేలా ఏర్పాట్లు చేశామన్నారు.

తిరుపతిలో రూ.2,750 కోట్లతో ఇంటిగ్రేటెడ్ పిలిగ్రిమ్ టౌన్‌షిప్ నిర్మిస్తామని తెలిపారు. తిరుమల, తిరుపతిలో పారిశుద్ధ్య కార్మికుల సంఖ్య పెంచుతామన్నారు. శ్రీవారి ఆలయంలో నెయ్యి కోసం 500 ఆవులు కొనుగోలు చేయనున్నట్లు చెప్పారు. తిరుమల, తిరుపతిలో వన్యప్రాణుల సంరక్షణకు రూ.16.4 కోట్లు విడుదల చేస్తామని తెలిపారు. భక్తుల సౌకర్యార్థం శ్రీవారి మెట్టుకు వెళ్లే రోడ్డు మార్గాన్ని అభివృద్ధి చేయాలని నిర్ణయించినట్లు చెప్పారు.

బ్రహ్మోత్సవాల బహుమానంగా ఒక్కో తితిదే ఉద్యోగికి రూ.16,940, కాంట్రాక్ట్ ఉద్యోగికి రూ.8,470లు అందజేయనున్నట్లు పేర్కొన్నారు. వేదపారాయణదారులకు, ప్రబంధం చేసే వారికి వేతన పెంపు చేపట్టాలని నిర్ణయించామన్నారు. స్విమ్స్‌లో పరికరాల బకాయిలకు

ఆర్థిక విపత్తు అంచున భారత్.. విదేశీ గడ్డ నుంచి రాహుల్ మరోసారి విమర్శలు

మొదటిపేజీ తరువాయి

అదే సమయంలో భారీగా నిరుద్యోగ సమస్య, విద్యా వ్యవస్థలో తీవ్రమైన లోపాలు ఉన్నాయన్నారు. వీటి వల్ల దేశంలోని లక్షలాదిమంది మధ్యతరగతి యువత తీవ్ర నిరాశలో ఉన్నారని పేర్కొన్నారు. ఆ నిరాశే ప్రభుత్వం పట్ల అసహనంగా మారుతోందని తెలిపారు. ప్రస్తుతం అమెరికా పర్యటనలో ఉన్న ఆయన కొలంబియా విశ్వవిద్యాలయంలో జరిగిన ఓ కార్యక్రమంలో విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ ఈ వ్యాఖ్యలు చేశారు.

'దేశంలోని సమస్యలపై మేము అధ్యయనం చేస్తున్నాం. కానీ అసలు సమస్య ఏమిటంటే.. భారత విద్యార్థులకు దేశంలో భవిష్యత్తు ఏమాత్రం కనిపించట్లేదు. సరైన ఉద్యోగ అవకాశాలు లేకపోవడంతో యువత తమ భవిష్యత్తు గురించి ఆందోళన చెందుతున్నారు. నిరుద్యోగం, పరిమితమైన ఉద్యోగ అవకాశాలు, విద్యా వ్యవస్థలో లోపాలు అనేవి విస్మరించడానికి వీలుకాని తీవ్రమైన సవాళ్లు' అని రాహుల్ గాంధీ పేర్కొన్నారు.

ఎన్నికల సంఘం సాయంతోనే ఓటుచోరీ..

'ఎన్నికల సంఘం సాయంతోనే అధికార భాజపా దేశంలో ఓటుచోరీకి పాల్పడుతోంది. 2024లో ఓటు వేసిన 14 కోట్ల మంది ప్రజలను ఓటర్ల జాబితా నుంచి తొలగించారు. ఇలాంటి పరిస్థితుల్లో ఒక ఎన్నికను ఎలా చెల్లుబాటు అయ్యేదిగా పరిగణించగలరని మేము ఎన్నికల సంఘాన్ని ప్రశ్నిస్తున్నాం. అయినా, వారు దీనిపై మౌనం వహిస్తున్నారు. ఈ సమస్యను పూర్తిగా నిర్మూలించాలంటే ఎన్నికల వ్యవస్థను సంస్కరించాలి. అందుకోసమే మేము పోరాడుతున్నాం. భారత ఎన్నికల్లో మోసాలు చోటుచేసుకుంటున్నాయని నిరూపించడానికి మా వద్ద అన్ని ఆధారాలు ఉన్నాయి. ప్రభుత్వంలోని కీలక అధికారులే ఈ సమాచారం ఇచ్చారు. అయితే ప్రభుత్వానికి భయపడి వారు బయటకు రావట్లేదు. కానీ భారత యువత మాత్రం అలా కాదు. సమాజంలో జరుగుతోన్న అన్యాయాన్ని ప్రశ్నించడానికి ఏకమయ్యారు. విద్యార్థి ఉద్యమాన్ని లేవనెత్తారు' అని రాహుల్ పేర్కొన్నారు. ప్రతిపక్ష నేత వ్యాఖ్యలపై భాజపా ఆగ్రహం వ్యక్తం చేసింది. విదేశీ గడ్డపై భారత్‌ను అవమానించడం ఆయనకు అలవాటుగా మారిపోయిందని విమర్శించింది.

నష్టాల్లో స్టాక్ మార్కెట్లు

మొదటిపేజీ తరువాయి

ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు బుధవారం నష్టాల్లో ముగిశాయి. కన్జూమర్ డ్యూరబుల్స్, మెటల్ స్టాక్స్‌లో అమ్మకాల ఒత్తిడితో సూచీలు నేలచూపులు చూశాయి. దీంతో రెండు రోజుల వరుస లాభాలకు బ్రేక్ పడింది. సెన్సెక్స్ 500.38 పాయింట్ల నష్టంతో 82,031.81 వద్ద ముగియగా.. నిఫ్టీ 159.45 పాయింట్లు కోల్పోయి 25,277.95 వద్ద స్థిరపడింది.

సెన్సెక్స్ 30 సూచీలో టైటాన్, టీసీఎస్, బజాజ్ ఫైనాన్స్, ఎటర్నల్, ఇండిగో షేర్లు నష్టపోయాయి. ఎస్‌బీఐ, ఐటీసీ, అల్ట్రాటెక్ సిమెంట్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, మారుతీ సుజుకీ షేర్లు లాభాల్లో ముగిశాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 92 డాలర్ల వద్ద ట్రేడవుతుండగా.. బంగారం ఔన్సు 3773 డాలర్ల వద్ద కొనసాగుతోంది. డాలరుతో రూపాయి మారకం విలువ 93.45గా ఉంది.

రూ.4 లక్షలు దాటిన కిలో వెండి ధర.

మొదటిపేజీ తరువాయి

గత కొన్ని రోజులుగా బంగారం, వెండి ధరలు దిద్దుబాటుకు గురవుతున్నాయి. యూఎస్ ట్రెజరీ బాండ్ ఈల్డ్స్ పెరగడం, అమెరికా ఫెడ్ వడ్డీ రేట్లు పెంచుతుందన్న అంచనాలతో వీటి ధరలు తగ్గుముఖం పడుతున్నాయి. అయితే, ఈ రెండు లోహాల్లో వెండి ధర పతనం కాస్త భిన్నం. ఈ ఏడాది ప్రారంభంలో ఔన్సు వెండి 120 డాలర్లు దాటింది. దేశీయంగా కిలో వెండి ధర రూ.4 లక్షలు మించింది. బంగారంతో పోలిస్తే శరవేగంగా దూసుకెళ్లి అందరినీ ఆశ్చర్యపరిచింది. ఎప్పుడూ రూ.లక్షలోపే ఉండే వెండి ఈ స్థాయికి వెళ్లడం చూసి అప్పట్లో ముక్కున వేలేసుకున్నారు. ఇప్పుడు అదే స్థాయిలో పతనమవుతోంది.

1980 గరిష్ఠాల దిగువకు

అంతర్జాతీయ మార్కెట్‌లో గత కొంతకాలంగా ఔన్సు వెండి 50 డాలర్ల దిగువనే ట్రేడవుతోంది. బుధవారం మరింత క్షీణించి 45.87 డాలర్ల స్థాయికి చేరింది. దీంతో దేశీయంగా ప్రస్తుతం కిలో వెండి ధర రూ.1.70 లక్షల దిగువన పలుకుతోంది. అంతర్జాతీయంగా దీని ధర చూసినప్పుడు 1980, 2011లో గరిష్ఠ స్థాయిల కంటే దిగువన వెండి ట్రేడవుతోంది. చరిత్రలో 1980 జనవరి 18న వెండి 49.45 డాలర్ల వద్ద గరిష్ఠాన్ని తాకింది. ఆ తర్వాత మళ్లీ 2011 ఏప్రిల్ 20న 48.44 డాలర్ల వద్ద గరిష్ఠాలను నమోదు చేసింది. ఆ తర్వాత ఈ ఏడాది ప్రారంభంలో 120 డాలర్ల స్థాయికి చేరిన వెండి.. ఏడాది చివరికి వచ్చేసరికి 60 శాతానికి పైగా తన విలువను కోల్పోయింది.

కారణం ఏంటి?

అమెరికాలో ద్రవ్యోల్బణం ఎక్కువగా ఉండటంతో ఫెడరల్ రిజర్వ్ మళ్లీ వడ్డీ రేట్లను పెంచుతుందనే అంచనాలు బలపడ్డాయి. వడ్డీ రేట్లు పెరిగితే వడ్డీ రాని వెండి వంటి లోహాలపై పెట్టుబడిదారులకు ఆసక్తి తగ్గుతుంది.

అంతర్జాతీయ మార్కెట్లో అమెరికన్ డాలర్ విలువ, ట్రెజరీ బాండ్ ఈల్డ్స్ భారీగా పెరిగాయి. దీనివల్ల ఇన్వెస్టర్లు వెండి నుంచి పెట్టుబడులను ఉపసంహరించుకుని సురక్షితమైన ప్రభుత్వ బాండ్ల వైపు మళ్లుతున్నారు. ఇతర ఆర్థిక సాధనాల్లో పెట్టుబడులు ఒత్తిడి ఎదుర్కొంటుండటంతో ఇన్వెస్టర్లు తమ నగదు అవసరాల కోసం బంగారం, వెండి వంటి లోహాలను విక్రయిస్తుండడం మరో కారణం.

వెండికి పెట్టుబడి డిమాండ్‌తో పాటు పారిశ్రామిక వినియోగం ఎక్కువగా ఉంటుంది. ప్రస్తుతం పారిశ్రామిక డిమాండ్ తగ్గవచ్చనే అంచనాలు కూడా వెండిపై అదనపు ఒత్తిడిని పెంచుతున్నాయని నిపుణులు పేర్కొంటున్నారు.

భారీగా తగ్గిన బంగారం,

మొదటిపేజీ తరువాయి

పెళ్లిళ్ల సీజన్‌లో బంగారం, వెండి ధరలు దిగొచ్చాయి. ఫెడ్ వడ్డీ రేట్లు పెంచుతున్న అంచనాలు, అమెరికా ట్రెజరీ బాండ్ ప్రతిఫలాలు పెరగడంతో ఈ లోహాల మెరుపు తగ్గుతోంది. దాంతో హైదరాబాద్ మార్కెట్‌లో బుధవారం 10 గ్రాముల మేలిమి బంగారం రూ.2,500 వరకు పడిపోయింది.

24 క్యారెట్ల 10 గ్రాముల పుత్తడి ప్రస్తుతం రూ.1,35,910కి దిగొచ్చింది. క్రితం రోజు ముగింపు ధర 1,38,400తో పోలిస్తే రూ.2,500కి పైగా తగ్గింది. మరోవైపు వెండి పరిస్థితి కూడా అలాగే ఉంది. కిలో వెండి రూ.1,74,749 నుంచి రూ.1,69,510కి పడింది. మొత్తంగా రూ.5వేలకుపైగా తగ్గింది. అంతర్జాతీయ మార్కెట్‌లో స్పాట్ గోల్డ్ (+శీశ్రీఎ) ధర 1.8 శాతం వరకు పతనమై.. ఔన్సు ధర 3789 డాలర్లకు దిగొచ్చింది. ఇక, వెండి (ూఅశ్రీజవతీ) కూడా ఔన్సు ధర 46.02 డాలర్లకు పడిపోయింది. కమొడిటీ ఎక్స్ఛేంజ్‌లో గోల్డ్ ఫ్యూచర్స్ 10 గ్రాముల ధర రూ.1,31,512 గా ఉంది. సిల్వర్ ఫ్యూచర్ కేజీ ధర రూ.1,64,279గా కొనసా

RN NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక
గురువారం నవంబర్ 19, 2026

వడ్ల కొనుగోలు కేంద్రాలు ఇంకెప్పుడు ప్రారంభిస్తారు?

దళారీ వ్యవస్థను ప్రోత్సహిస్తూ, రైతులను గోస పెడుతున్న కాంగ్రెస్ రేవంత్ రెడ్డి సర్కార్...
ఐకేపీ, పంట కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలి
బిజెపి జిల్లా అధ్యక్షుడు సాయిని మల్లేశం డిమాండ్...



కరీంనగర్ నవంబర్ 18 జన తెలంగాణ

జిల్లాలో వరి కోతలు పూర్తయినప్పటికీ, ఇప్పటికీ ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించకపోవడంపై బిజెపి జిల్లా అధ్యక్షుడు సాయిని మల్లేశం తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. పంట కొనుగోలు విషయంలో రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తున్న నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ బుధవారం తిమ్మాపూర్ మండల అధ్యక్షుడు చింతం శ్రీనివాస్ ఆధ్వర్యంలో తహసీల్దార్ కు వినతిపత్రం సమర్పించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సాయిని మల్లేశం మాట్లాడుతూ.. కొనుగోలు కేంద్రాలకు నేటికీ రైస్ మిల్లులనుకేటాయించకపోవడం, ఒక్క క్వింటాల్ ధాన్యం కూడా కొనుగోలు చేయకపోవడం చూస్తుంటే అధికారులు ప్రైవేట్ వ్యాపారులతోకుమ్మక్కయ్యారనే అనుమానం కలుగుతోందని ఆరోపించారు. రైతుల వద్ద నుంచి ధాన్యం కొనుగోలు చేసి గోదాములకు తరలించాల్సిన అధికారులు, మిల్లుల కేటాయింపులో ఎందుకు జాప్యం చేస్తున్నారని ఆయన ప్రశ్నించారు. దీని వెనుక ఉన్న ఆంతర్యం ఏమిటో చెప్పాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలు తెరవకపోవడంతో రైతుల నిస్సహాయతను దళారులు ఆసరాగా చేసుకుంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కనీస మద్దతు ధర కంటే క్వింటాలుకు రూ. 200 నుండి రూ. 300 తక్కువ ధరకు ధాన్యాన్ని కొనుగోలు చేస్తూ రైతులను దోచుకుంటున్నారని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వమే దళారీ వ్యవస్థను ప్రోత్సహిస్తూ రైతులను గోసపెట్టే ప్రయత్నం చేస్తున్నట్టు స్పష్టంగా కనబడుతుందన్నారు. ప్రధానంగా ధాన్యం కొనుగోలు విషయాల్లో తక్షణమే జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకుని, విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తున్న జిల్లా పౌరసరఫరాల శాఖ ఉన్నతాధికారులను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఐకెపి కొనుగోలు కేంద్రాలను పూర్తిస్థాయిలో ప్రారంభించి రైతుల వద్ద ఉన్న ధాన్యాన్ని కొనుగోలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి బొంతల కళ్యాణ్ చంద్ర, జిల్లా కార్యవర్గ సభ్యులు మా ఊరపు సంపత్ కుమార్ , బూట్ల శ్రీనివాస్ , రామ్ హనుమాన్ నగర్ సర్పంచ్ పిసికా సౌజన్య కృష్ణ కిషోర్, అందే శేఖర్ ,గొట్టిముక్కల తిరుపతిరెడ్డి, గడ్డం అరుణ్, ఎర్రోజు లక్ష్మణ్ , కొయ్యడ శ్రీనివాస్ , మహేందర్ రెడ్డి , ఓంకార్ యాదవ్, సుద్దాల సతీష్ ,ఎలకపల్లి స్వామి, కందుకూరి ఈశ్వర చారి ,బుడిగ నరేష్ ,పాశం సంపత్ ,తొర్తి సంతోష్ ,వేల్పుల నరేష్, ప్రశాంత్ ,వినయ్, చింతల సంపత్ రెడ్డి, బూరుగు శ్రీనివాసరెడ్డి, కామెర వెంకటేష్, సుగుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

వడ్ల కొనుగోలు కేంద్రాలు ఇంకెప్పుడు ప్రారంభిస్తారు?

దళారీ వ్యవస్థను ప్రోత్సహిస్తూ, రైతులను గోస పెడుతున్న కాంగ్రెస్ రేవంత్ రెడ్డి సర్కార్...
ఐకేపీ, పంట కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలి

కరీంనగర్ నవంబర్ 18 జన తెలంగాణ

బిజెపి జిల్లా అధ్యక్షుడు సాయిని మల్లేశం డిమాండ్...

జిల్లాలో వరి కోతలు పూర్తయినప్పటికీ, ఇప్పటికీ ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించకపోవడంపై బిజెపి జిల్లా అధ్యక్షుడు సాయిని మల్లేశం తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. పంట కొనుగోలు విషయంలో రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తున్న నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ బుధవారం తిమ్మాపూర్ మండల అధ్యక్షుడు చింతం శ్రీనివాస్ ఆధ్వర్యంలో తహసీల్దార్ కు వినతిపత్రం సమర్పించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సాయిని మల్లేశం మాట్లాడుతూ.. కొనుగోలు కేంద్రాలకు నేటికీ రైస్ మిల్లులనుకేటాయించకపోవడం, ఒక్క క్వింటాల్ ధాన్యం కూడా కొనుగోలు చేయకపోవడం చూస్తుంటే అధికారులు ప్రైవేట్ వ్యాపారులతోకుమ్మక్కయ్యారనే అనుమానం కలుగుతోందని ఆరోపించారు. రైతుల వద్ద నుంచి ధాన్యం కొనుగోలు చేసి గోదాములకు తరలించాల్సిన



అధికారులు, మిల్లుల కేటాయింపులో ఎందుకు జాప్యం చేస్తున్నారని ఆయన ప్రశ్నించారు. దీని వెనుక ఉన్న ఆంతర్యం ఏమిటో చెప్పాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలు తెరవకపోవడంతో రైతుల నిస్సహాయతను దళారులు ఆసరాగా చేసుకుంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కనీస మద్దతు ధర కంటే క్వింటాలుకు రూ. 200 నుండి రూ. 300 తక్కువ ధరకు ధాన్యాన్ని కొనుగోలు చేస్తూ రైతులను దోచుకుంటున్నారని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వమే దళారీ వ్యవస్థను ప్రోత్సహిస్తూ రైతులను గోసపెట్టే ప్రయత్నం చేస్తున్నట్టు స్పష్టంగా కనబడుతుందన్నారు. ప్రధానంగా ధాన్యం కొనుగోలు విషయాల్లో తక్షణమే జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకుని, విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తున్న జిల్లా పౌరసరఫరాల శాఖ ఉన్నతాధికారులను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఐకెపి కొనుగోలు కేంద్రాలను పూర్తిస్థాయిలో ప్రారంభించి రైతుల వద్ద ఉన్న ధాన్యాన్ని కొనుగోలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి బొంతల కళ్యాణ్ చంద్ర, జిల్లా కార్యవర్గ సభ్యులు మా ఊరపు సంపత్ కుమార్ , బూట్ల శ్రీనివాస్ , రామ్ హనుమాన్ నగర్ సర్పంచ్ పిసికా సౌజన్య కృష్ణ కిషోర్, అందే శేఖర్ ,గొట్టిముక్కల తిరుపతిరెడ్డి, గడ్డం అరుణ్, ఎర్రోజు లక్ష్మణ్ , కొయ్యడ శ్రీనివాస్ , మహేందర్ రెడ్డి , ఓంకార్ యాదవ్, సుద్దాల సతీష్ ,ఎలకపల్లి స్వామి, కందుకూరి ఈశ్వర చారి ,బుడిగ నరేష్ ,పాశం సంపత్ ,తొర్తి సంతోష్ ,వేల్పుల నరేష్, ప్రశాంత్ ,వినయ్, చింతల సంపత్ రెడ్డి, బూరుగు శ్రీనివాసరెడ్డి, కామెర వెంకటేష్, సుగుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

రాజేంద్రనగర్ నియోజకవర్గంలో ఘనంగా నూతన 'చేయూత' పెన్షన్ మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమం



సైబరాబాద్ నవంబర్ 18 జన తెలంగాణ

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలలో భాగంగా, రాజేంద్రనగర్ నియోజకవర్గ పరిధిలో అర్హులైన లబ్ధిదారులకు నూతనంగా మంజూరైన 'చేయూత' పెన్షన్ల మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమం బుధవారం (18-11-2026) ఉదయం 10:30 గంటలకు ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం (గ్రాజూఖ) ఆడిటోరియంలో నిర్వహించబడింది.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రాజేంద్రనగర్ నియోజకవర్గ శాసనసభ్యులు టి. ప్రకాష్ గౌడ్ నూతనంగా పెన్షన్లు మంజూరైన లబ్ధిదారులకు స్వయంగా మంజూరు పత్రాలను అందజేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ, రాష్ట్రంలోని పేద, బడుగు, బలహీన వర్గాల ఆర్థిక భద్రత మరియు సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తోందని తెలిపారు. వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, ఒంటరి మహిళలు మరియు వివిధ వృత్తులపై ఆధారపడిన అర్హులైన వారికి చేయూత పెన్షన్లు ఎంతో ఆసరాగా నిలుస్తాయని పేర్కొన్నారు.

నూతనంగా పెన్షన్లు మంజూరైన లబ్ధిదారులకు ప్రభుత్వం నిర్దేశించిన విధానాల ప్రకారం పెన్షన్ నగదు నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో జమ అవుతుందని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ పారదర్శకంగా అందేలా అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, రాజకీయ నాయకులు, సంబంధిత సిబ్బంది మరియు పెద్ద సంఖ్యలో నూతన పెన్షన్ లబ్ధిదారులు పాల్గొన్నారు.

న్యాయవాదులు డిపాజిట్ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి..

--కరీంనగర్ న్యాయవాదుల సహకార సంఘం చైర్మన్ గడ్డం లక్ష్మణ్.



కరీంనగర్ నవంబర్ 18 జన తెలంగాణ

కరీంనగర్ కోర్టు పరిధిలోని న్యాయవాదుల ఆధ్వర్యంలో ఇటీవల ప్రారంభించిన కో ఆపరేటివ్ సొసైటీ ఆధ్వర్యంలో కోర్టు కు జమానాత్ కోసం చేస్తున్నటువంటి డిపాజిట్ సదుపాయాన్ని న్యాయవాదులు, తద్వారా కక్షిదారులు వినియోగించుకోవాలని న్యాయవాదుల సహకార సంఘం చైర్మన్ గడ్డం లక్ష్మణ్ కోరారు. ఇటీవల ప్రారంభించిన ఈ సదుపాయం సందర్భంగా ఇద్దరి పేరు మీద ఫిక్స్ డిపాజిట్ బాండ్ పత్రాలను తయారు చేసి బుధవారం వారికి అందించారు. ఈ సదుపాయం వల్ల కోర్టు లో నిందితుల పక్షాన జమానత్ కోసం వినియోగించే డిపాజిట్ బాండ్ లను ఇతర బ్యాంకు లలో చేసుకొనే ప్రయాస తప్పినట్లయిందని ఇందుకు సహకరించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎస్. శివకుమార్, ఇతరత్రా సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు.సొసైటీ ప్రధాన కార్యదర్శి బెజ్జెంకి శ్రీకాంత్,కోశాధికారి సుంకె దేవకిషన్,సీనియర్ న్యాయవాదులు కొరివి వేణుగోపాల్,గౌరు రాజిరెడ్డి,రాజు, సామ్యూల్,వెంకటేష్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

విద్యుత్ ఆదా -- డబ్బు ఆదా

చిన్న చిన్న మార్పులతో విద్యుత్ బిల్లును తగ్గించుకోండి..
ఇంధన వనరులను సంరక్షించండి

హైదరాబాద్ నవంబర్ 18 జన తెలంగాణ

విద్యుత్‌ను పొదుపుగా, సమర్థవంతంగా వినియోగించడం ద్వారా విద్యుత్ బిల్లులను తగ్గించుకోవడంతో పాటు విలువైన ఇంధన వనరులను భవిష్యత్ తరాలకు అందించవచ్చని తెలంగాణ దక్షిణ విద్యుత్ పంపిణీ సంస్థ (ఎ+ఖ్రాణజూ) పేర్కొంది. విద్యుత్‌ను అవసరమైన మేరకే వినియోగిస్తూ, అనవసర వృథాను అరికట్టాలని వినియోగదారులకు సూచించింది.

గృహాలు, దుకాణాలు, కార్యాలయాలు, పరిశ్రమలు, వ్యవసాయ రంగాల్లో చిన్న చిన్న మార్పులు, విద్యుత్ పొదుపు చర్యలు పాటించడం ద్వారా గణనీయమైన విద్యుత్‌ను ఆదా చేయవచ్చని సంస్థ తెలిపింది. విద్యుత్ పొదుపు అనేది కేవలం బిల్లుల తగ్గింపుకే పరిమితం కాకుండా పర్యావరణ పరిరక్షణకు కూడా దోహదపడుతుందని పేర్కొంది.

గృహ వినియోగదారులు పాటించాల్సిన సూచనలు:
– సంప్రదాయ బల్బుల స్థానంలో విద్యుత్‌ను తక్కువగా వినియోగించే ఎల్‌ఈడీ (ఖ్రాజుణ) లైట్లను ఉపయోగించాలి.
– బీఈఈ (దీజుజు) స్టార్ రేటింగ్ కలిగిన విద్యుత్ పరికరాలకు ప్రాధాన్యత ఇవ్వాలి.
– అవసరం లేనప్పుడు లైట్లు, ఫ్యాన్లు, ఏసీలు, ఇతర విద్యుత్ పరికరాలను ఆఫ్ చేయాలి.
– టీవీలు, కంప్యూటర్లు వంటి పరికరాలను అవసరం లేనప్పుడు పూర్తిగా స్విచ్ ఆఫ్ చేయాలి.
– పగటిపూట సహజమైన వెలుతురు, గాలిని వీలైనంత ఎక్కువగా వినియోగించుకోవాలి.
– ఏసీలను అవసరమైన ఉష్ణోగ్రత వద్ద నిర్వహిస్తూ, ఫిల్టర్లను క్రమం తప్పకుండా శుభ్రం చేయాలి.

దుకాణాలు, కార్యాలయాల్లో విద్యుత్ పొదుపు:
– విద్యుత్ సామర్థ్యం కలిగిన లైటింగ్, ఏసీలు, మోటార్లను వినియోగించాలి.
– అవసరాన్ని బట్టి ఆక్యుపెన్సీ సెన్సార్లు, ఆటోమేటిక్ టైమర్లను ఏర్పాటు చేసుకోవాలి.
– పని వేళలు ముగిసిన తర్వాత విద్యుత్ పరికరాలను తప్పనిసరిగా ఆఫ్ చేయాలి.
– విద్యుత్ వినియోగాన్ని ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ పొదుపు చర్యలు చేపట్టాలి.
– అవసరమైన చోట ఇంధన ఆడిట్ నిర్వహించాలి.

పరిశ్రమలు పాటించాల్సిన చర్యలు:
– అధిక సామర్థ్యం కలిగిన ×ఙు3/×ఙు4 మోటార్లను వినియోగించాలి.
– అవసరాన్ని బట్టి వేరియబుల్ ఫ్రీక్వెన్సీ డ్రైవ్స్ (ఎఖీణం) ఏర్పాటు చేయాలి.
– పవర్ ఫ్యాక్టర్‌ను నిర్దేశిత స్థాయిలో నిర్వహించాలి.
– విద్యుత్ వినియోగాన్ని నిరంతరం పర్యవేక్షిస్తూ గరిష్ఠ డిమాండ్‌ను నియంత్రించాలి.
– యంత్రాలు, విద్యుత్ పరికరాలకు క్రమం తప్పకుండా నిర్వహణ చేపట్టాలి.

రైతులకు విద్యుత్ పొదుపు సూచనలు:
– తగిన సామర్థ్యం కలిగిన వ్యవసాయ పంపుసెట్లను వినియోగించాలి.
– పంపుసెట్లు, మోటార్లు, విద్యుత్ కనెక్షన్లను ఎప్పటికప్పుడు తనిఖీ చేయించుకోవాలి.
– నీటి పైపులు, వాల్వుల్లో లీకేజీలు లేకుండా చూసుకోవాలి.
– నీటి వృథాను అరికట్టేందుకు బిందు సేద్యం, తుంపర సేద్య పద్ధతులను ప్రోత్సహించాలి.
– అవసరానికి అనుగుణంగా నీటి పంపింగ్ నిర్వహణ చేపట్టాలి.

విద్యుత్ పొదపు ప్రతి ఒక్కరి బాధ్యత అని ఎ+ఖ్రాణజూ స్పష్టం చేసింది. ప్రతి ఇంటి నుంచి ప్రతి పరిశ్రమ వరకు విద్యుత్ ఆదా చర్యలను అలవాటుగా మార్చుకోవాలని, అనవసర విద్యుత్ వినియోగాన్ని తగ్గించి బాధ్యతాయుతమైన వినియోగదారులుగా వ్యవహరించాలని విజ్ఞప్తి చేసింది.

విద్యుత్‌ను ఆదా చేద్దాం.. విద్యుత్ బిల్లును తగ్గించుకుందాం.. భవిష్యత్ తరాలకు ఇంధన వనరులను సంరక్షిద్దాం.

విద్యుత్ పొదుపు -- సామాజిక బాధ్యత!

100 మందికి పైగా పాల్గొనే కార్యక్రమాలు, సమావేశాల నిర్వహణకు మార్గదర్శకాలు జారీ చేసిన జవీజ -- ఖూజదీ పోర్టల్ ద్వారా ముందస్తు సమాచారం తప్పనిసరి

సైబరాబాద్ నవంబర్ 18, జన తెలంగాణ

100 మందికి పైగా పాల్గొనే కార్యక్రమాలు, సమావేశాల సందర్భంగా ఘన వ్యర్థాల నిర్వహణను సమర్థవంతంగా చేపట్టేందుకు సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ నిబంధనల్లోని రూల్ 5(1)(ఐ) ప్రకారం సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జవీజ) అన్ని డిప్యూటీ కమిషనర్లకు ఆదేశాలు జారీ చేసింది.

ఈ మార్గదర్శకాల ప్రకారం, అనుమతి లేని ప్రదేశాల్లో 100 మందికి పైగా పాల్గొనే కార్యక్రమాలు లేదా సమావేశాలను నిర్వహించే నిర్వాహకులు, కార్యక్రమానికి కనీసం మూడు పని దినాల ముందుగానే ఖూజదీ ఈవెంట్ ఇంటిమేషన్ పోర్టల్ ద్వారా సంబంధిత స్థానిక సంస్థకు సమాచారం అందించాలి.

కార్యక్రమాల నిర్వాహకులు తప్పనిసరిగా క్రింది చర్యలు చేపట్టాలి:

1. లిముందస్తు సమాచారం తప్పనిసరి: ప్రతిపాదిత కార్యక్రమానికి సంబంధించిన వివరాలను కనీసం మూడు పని దినాల ముందుగానే ఖూజదీ ఈవెంట్ ఇంటిమేషన్ పోర్టల్ ద్వారా సమర్పించాలి.

2. లివ్యర్థాల వేరు చేయడం:లి కార్యక్రమం జరిగే ప్రదేశంలోనే వ్యర్థాలను నిర్దేశించిన వర్గాల ప్రకారం తప్పనిసరిగా వేరు చేయాలి.

3. లిఅధీకృత వ్యర్థాల సేకరణ:లి వేరు చేసిన వ్యర్థాలను స్థానిక సంస్థ సూచించిన అధీకృత వ్యర్థాల సేకరణదారులు లేదా ఏజెన్సీలకు అప్పగించాలి.

4. లివ్యర్థాల సరైన పారవేత:లి కార్యక్రమంలో ఉత్పత్తి అయ్యే వ్యర్థాల సేకరణ, రవాణా మరియు శాస్త్రీయ పద్ధతిలో పారవేతకు అవసరమైన ఏర్పాట్లు చేయాలి.



ఈ నేపథ్యంలో, సైబరబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అన్ని డిప్యూటీ కమిషనర్లు తమ పరిధిలోని కార్యక్రమాల నిర్వాహకులు, ఫంక్షన్ హాళ్ల యాజమాన్యాలు, ఈవెంట్ మేనేజ్‌మెంట్ సంస్థలు మరియు ఇతర సంబంధిత వర్గాలకు ఈ మార్గదర్శకాలపై విస్తృతంగా అవగాహన కల్పించాలని ఆదేశించారు.

అలాగే, ఖూజదీ ఈవెంట్ ఇంటిమేషన్ పోర్టల్ వినియోగం, ముందస్తు సమాచారం అందించాల్సిన తప్పనిసరి నిబంధనలపై అవగాహన కల్పించడంతో పాటు, నిబంధనల అమలును పర్యవేక్షించాలని, సంబంధిత శానిటేషన్ అధికారులు మరియు క్షేత్రస్థాయి సిబ్బందితో సమన్వయం చేసుకోవాలని డిప్యూటీ కమిషనర్లకు సూచించారు. సైబరాబాద్ పరిధిలో జరిగే అన్ని బహిరంగ కార్యక్రమాలు, సమావేశాల్లో ఈ ఆదేశాలను కచ్చితంగా అమలు చేస్తూ, ఘన వ్యర్థాల నిర్వహణను పటిష్టంగా చేపట్టాలని కమిషనర్ అన్ని డిప్యూటీ కమిషనర్లను ఆదేశించారు.

సమాచారం తప్పనిసరి

హైదరాబాద్ నవంబర్ 18 జన తెలంగాణ



గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) 09.11.2026 నుండి 05.12.2026 వరకు అన్ని 30 సర్కిళ్లలో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాన్ని నిర్వహించనుంది. ఈ కార్యక్రమం 'ప్రగతి 50 నగరాల' ఫ్రేమ్‌వర్క్ యొక్క కీలక పనితీరు సూచికల (కీ పెర్ఫార్మెన్స్ ఇండికేటర్స్) ఆధారంగా రూపొందించబడింది. ప్రతి వారానికి ఒక అంశం ఉంటుంది, మరియు ప్రతి పనిదినానికి ఒక నిర్దిష్ట కార్యాచరణ ప్రణాళిక చేయబడింది.

రెండవ వారంలోని 9వ రోజు కార్యాచరణ (18.11.2026): గుర్తించిన పాఠశాలల్లో పొడి వ్యర్థాల సేకరణ మరియు రీసైక్లర్లతో అనుసంధాన కార్యక్రమం; రీసైక్లర్ల గుర్తింపు; జీహెచ్ఎంసీలోని అన్ని 30 సర్కిళ్లలో ఒప్పందాలు కుదుర్చుకోవడం జరిగింది. పొడి వ్యర్థాల సేకరణ కార్యక్రమంలో చేర్చబడిన పాఠశాలలు (సంఖ్య): 38; సేకరించిన పొడి వ్యర్థాలు (కిలోలు): 138; గుర్తించిన రీసైక్లర్లు-కొబ్బరి/వస్త్రాలు/రబ్బరు మొదలైనవి, (సంఖ్య) 11 మరియు రీసైక్లర్లు-కబాడీవాలాలతో కుదుర్చుకున్న ఒప్పందాలు (సంఖ్య) 9.

నవంబర్ 9 నుంచి 4 వారాల ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాన్ని ప్రారంభించిన జీహెచ్ఎంసీ

జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక
గురువారం నవంబర్ 19, 2026

ఇంటి పైకప్పుపైనే విద్యుత్ ఉత్పత్తి

పీఎం సూర్య ఘర్ పథకాన్ని సద్వినియోగం చేసుకోండి.. రూఫ్‌టాప్ సోలార్ ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం నుంచి రూ.78,000 వరకు సబ్సిడీ

హైదరాబాద్ నవంబర్ 18 జన తెలంగాణ

రాష్ట్రంలో పునరుత్పాదక ఇంధన వినియోగాన్ని ప్రోత్సహిస్తూ, సౌర విద్యుత్ ఉత్పత్తిని పెంపొందించే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పీఎం సూర్య ఘర్: ముఫ్త్ బిజ్లీ యోజన పథకాన్ని గృహ వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని తెలంగాణ పునరుత్పాదక ఇంధన అభివృద్ధి సంస్థ (ు+=జుణజూ) విజ్ఞప్తి చేసింది. ఈ పథకం ద్వారా అర్హత కలిగిన గృహ వినియోగదారులు తమ ఇంటి పైకప్పుపై రూఫ్‌టాప్ సోలార్ విద్యుత్ వ్యవస్థలను ఏర్పాటు చేసుకునేందుకు కేంద్ర ప్రభుత్వం ఆర్థిక సహాయం అందిస్తోందని తెలిపింది.

ఇంటి పైకప్పుపై సోలార్ ప్యానెళ్లను ఏర్పాటు చేసుకోవడం ద్వారా సూర్యరశ్మి నుంచి విద్యుత్‌ను ఉత్పత్తి చేసుకుని గృహ అవసరాలకు వినియోగించుకోవచ్చని, తద్వారా సంప్రదాయ విద్యుత్‌పై ఆధారపడటాన్ని తగ్గించుకోవడంతో పాటు దీర్ఘకాలంలో విద్యుత్ బిల్లుల భారాన్ని తగ్గించుకునే అవకాశం ఉంటుందని ు+=జుణజూ పేర్కొంది. అదనపు సౌర విద్యుత్‌ను నిబంధనలకు అనుగుణంగా విద్యుత్ గ్రిడ్‌కు అనుసంధానం చేసుకునే సదుపాయం కూడా ఉందని వివరించింది.

కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయం:

పీఎం సూర్య ఘర్ పథకం కింద గృహ వినియోగదారులకు ఏర్పాటు చేసుకునే సోలార్ సామర్థ్యాన్ని బట్టి కేంద్ర ఆర్థిక సహాయం అందుబాటులో ఉంటుంది.

1 కిలోవాట్ సామర్థ్యం: రూ.30,000 సబ్సిడీ.

2 కిలోవాట్ల సామర్థ్యం: రూ.60,000 సబ్సిడీ.

3 కిలోవాట్లు లేదా అంతకంటే ఎక్కువ సామర్థ్యం: గరిష్ఠంగా రూ.78,000 సబ్సిడీ.



ఈ ఆర్థిక సహాయం పథక మార్గదర్శకాలు, అర్హతలు, సాంకేతిక ప్రమాణాలు, అధికారిక ఆమోదానికి లోబడి ఉంటుంది.

రూఫ్‌టాప్ సోలార్ ఏర్పాటు చేసుకునే విధానం:

గృహ వినియోగదారులు ముందుగా పీఎం సూర్య ఘర్ జాతీయ పోర్టల్ (ష్ట్రజూం://జూఎంబతీఝస్త్రష్ట్రుతీ.స్త్రశీజ.అఅ)లో నమోదు చేసుకోవాలి.

తమ విద్యుత్ కనెక్షన్‌కు సంబంధించిన వివరాలతో రూఫ్‌టాప్ సోలార్ కోసం దరఖాస్తు చేసుకోవాలి.

సంబంధిత విద్యుత్ పంపిణీ సంస్థ (డిస్కం) నుంచి గ్రిడ్ అనుసంధానానికి అవసరమైన సాంకేతిక అనుమతి పొందాలి.

పథకం కింద నమోదైన విక్రేత (=వస్త్రఅర్‌వతీవస ఎవఅసశీతీ) ద్వారా నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా సోలార్ వ్యవస్థను ఏర్పాటు చేయించుకోవాలి.

సోలార్ వ్యవస్థ ఏర్పాటు అనంతరం తనిఖీ, కమిషనింగ్, నెట్ మీటరింగ్ ప్రక్రియలను పూర్తి చేయాలి.

అవసరమైన వివరాలను జాతీయ పోర్టల్‌లో సమర్పించి, నిబంధనల ప్రకారం కేంద్ర సబ్సిడీని పొందవచ్చు.

సోలార్ ఏర్పాటు చేసుకునే ముందు తెలుసుకోవాల్సిన అంశాలు:

ఇంటి పైకప్పుపై తగినంత స్థలం, సూర్యరశ్మి అందుబాటులో ఉండేలా చూసుకోవాలి.

గృహ విద్యుత్ వినియోగానికి అనుగుణంగా సోలార్ వ్యవస్థ సామర్థ్యాన్ని ఎంపిక చేసుకోవాలి.

నాణ్యతా ప్రమాణాలు కలిగిన సోలార్ ప్యానెళ్లు, ఇన్వర్టర్లు, ఇతర పరికరాలను వినియోగించాలి.

పథకంలో నమోదైన విక్రేతల ద్వారానే సోలార్ వ్యవస్థలను ఏర్పాటు చేయించుకోవాలి.

సంబంధిత డిస్కం అనుమతులు, నెట్ మీటరింగ్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలి.

విద్యుత్ సరఫరా నిలిచినప్పుడు సోలార్ పనిచేస్తుందా?

సాధారణ గ్రిడ్-కనెక్టెడ్ సోలార్ వ్యవస్థలు భద్రతా కారణాల దృష్ట్యా విద్యుత్ గ్రిడ్ సరఫరా నిలిచినప్పుడు స్వయంచాలకంగా పనిచేయడం నిలిపివేస్తాయి. విద్యుత్ కోతల సమయంలో కూడా గృహ అవసరాలకు విద్యుత్ బ్యాకప్ కావాలనుకునే వినియోగదారులు బ్యాటరీతో కూడిన హైబ్రిడ్ సోలార్ వ్యవస్థలను ఎంచుకోవాల్సి ఉంటుంది.

సౌర విద్యుత్ వినియోగం ద్వారా పర్యావరణ పరిరక్షణకు తోడ్పడటంతో పాటు ఇంధన స్వయం సమృద్ధి సాధనలో ప్రతి కుటుంబం భాగస్వామి కావాలని ు+=జుణజూ కోరింది. అర్హత కలిగిన గృహ వినియోగదారులు పీఎం సూర్య ఘర్ పథకాన్ని సద్వినియోగం చేసుకుని తమ ఇళ్లపై రూఫ్‌టాప్ సోలార్ వ్యవస్థలను ఏర్పాటు చేసుకోవాలని విజ్ఞప్తి చేసింది.

ప్రతి ఇంటిపై సోలార్ వెలుగులు.. ప్రతి కుటుంబానికి విద్యుత్ పొదుపు.. స్వచ్ఛమైన భవిష్యత్తుకు సౌర విద్యుత్తే బాట!

ు+=జుణజూ -- సౌర విద్యుత్‌ను ప్రోత్సహిద్దాం.. పునరుత్పాదక ఇంధన వినియోగాన్ని పెంపొందిద్దాం.. ఇంధన స్వయం సమృద్ధి సాధిద్దాం.

చార్మినార్ జోన్‌లో పట్టణ సామాజిక అభివృద్ధి

(యూసీడీ) కార్యకలాపాలపై సమీక్షా సమావేశం

హైదరాబాద్, నవంబర్ 18, జన తెలంగాణ



శ్రీమతి అనితా గ్రేస్, అదనపు కమిషనర్, (యూసీడీ), శ్రీ కె. సత్యనారాయణ, జోనల్ కమిషనర్, చార్మినార్‌తో కలిసి నవంబర్ 18, 2026న చార్మినార్ జోన్‌లో పట్టణ సామాజిక అభివృద్ధి (యూసీడీ) కార్యకలాపాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు.

ఈ సమావేశంలో కింది కీలక అంశాలపై చర్చ జరిగింది:

1. స్వయం సహాయక బృందాలు (ఎస్‌హెచ్‌జీలు): అధికారులు స్వయం సహాయక బృందాల ఏర్పాటు మరియు బలోపేతంపై సమీక్షించారు. ప్రతి రిసోర్స్ పర్సన్ (ఆర్‌పి) 100 బృందాల ఏర్పాటుకు సహకరించాలని ఆదేశించారు. 34 మంది ఆర్‌పిలకు మరియు సుమారు 3,400 బృందాలకు సంబంధించిన లక్ష్యాలపై చర్చ జరిగింది.

2. బ్యాంకు అనుసంధానం: అధికారులు స్వయం సహాయక బృందాలకు బ్యాంకు అనుసంధానంలో పురోగతిని సమీక్షించారు మరియు అర్హులైన బృందాలకు సకాలంలో ఆర్థిక సహాయం అందేలా ప్రక్రియను వేగవంతం చేయడంపై చర్చించారు.

3. పి.ఎం. స్వనిధి పథకం: వీధి వ్యాపారులపై ప్రత్యేక దృష్టి సారించారు. పి.ఎం. స్వనిధి పథకం కింద ప్రయోజనాలను సులభతరం చేయడం, అర్హులైన లబ్ధిదారులకు అందుబాటులో ఉన్న ఆర్థిక సహాయం అందేలా చూడటంపై అధికారులు చర్చించారు.

యూసీడీ కార్యక్రమాల అమలును బలోపేతం చేయాలని, సంబంధిత సిబ్బంది మధ్య సమర్థవంతమైన సమన్వయం ఉండేలా చూడాలని అధికారులకు సూచించారు.

ఈ సమావేశానికి చార్మినార్ జోన్ డిప్యూటీ కమిషనర్లు, యూసీడీ అధికారులు, పీ.ఓ., సీ.ఓ.లు రిసోర్స్ పర్సన్స్ (ఆర్పీలు) హాజరయ్యారు.

బీజేపీ నగర కార్యాలయంలో కీలక సంస్థాగత సమావేశం

హైదరాబాద్ నవంబర్ 18 జన తెలంగాణ

హైదరాబాద్‌లోని బర్కత్‌పురా బీజేపీ నగర కార్యాలయంలో తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రాంచందర్ రావు గారి అధ్యక్షతన కీలక సంస్థాగత సమావేశం జరిగింది. ఈ సమావేశంలో తెలంగాణ బీజేపీ ఎన్నికల ఇన్‌చార్జి ఆశిష్ షెలార్ రాష్ట్ర బీజేపీ ఇన్‌చార్జి అభయ్ పాటిల్ పాల్గొన్నారు.

ఈ సమావేశానికి 300 మంది డివిజన్ అధ్యక్షులు, 9 మంది జిల్లా బీజేపీ అధ్యక్షులు, జిల్లా ఇన్‌చార్జిలు, జిల్లా పదాధికారులు హాజరయ్యారు.

రాబోయే మున్సిపల్ ఎన్నికల సన్నద్ధత, క్షేత్రస్థాయిలో పార్టీ సంస్థాగత నిర్మాణాన్ని మరింత బలోపేతం చేయడం, తెలంగాణలో పార్టీని మరింత పటిష్ఠం చేసేందుకు అనుసరించాల్సిన భవిష్యత్ కార్యాచరణపై సమావేశంలో విస్తృతంగా చర్చించారు.

మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

హైదరాబాద్ నవంబర్ 18 జన తెలంగాణ



మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలోని ఆర్ అండ్ బీ గెస్ట్ హౌస్‌లో లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ (జవీ=ఖీ) చెక్కులను పంపిణీ చేసిన గౌరవ ప్రభుత్వ విప్, డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పేద ప్రజలకు వైద్య ఖర్చుల భారం తగ్గించేందుకు ప్రభుత్వం సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా అండగా నిలుస్తోందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, అధికారులు లబ్ధిదారులు పాల్గొన్నారు.ప్రజా సంక్షేమమే లక్ష్యం -- పేదలకు అండగా ప్రజా ప్రభుత్వం.

గంజాయి అమ్మకం దారుని ఇంట్లో నోట్ల కట్టలు..

450. గ్రాముల గంజాయితో పాటు రూ.7.59 లక్షల నగదు స్వాధీనం.

హైదరాబాద్ నవంబర్ 18 జన తెలంగాణ

మలక్ పేట్ గన్సీ బజార్ మెహందీ గల్లి లోని హౌస్ నెంబర్ 21-6-275 ఇంట్లో గంజాయి అమ్మకాలు జరుగుతున్నాయని సమాచారం మేరకు మలక్ పే ట్ సీఐ నరేందర్ సిబ్బంది కలిసి తనిఖీలునిర్వహించారు.

వెస్ట్ బెంగాల్ కి చెందిన అరుణ్ కరర్ అనే వ్యక్తి ఇంట్లో తనిఖీలు నిర్వహించగా 450 గ్రాముల గంజాయి లభ్యమయింది.

నివాస గృహములో ఇతర ప్రాంతాల్లో గంజాయి కోసం తనిఖీలు నిర్వహిస్తుండగా ఎక్సైజ్ సిబ్బంది ఆశ్చర్యపోయే విధంగా నోట్ల కట్టలు బయటపడ్డాయి.

వాటిని లెక్కించగా రూ.7.59 లక్షలు గా ఉన్నాయి.

ఈ ప్రాంతంలో పనిచేసే లేబర్ కు క్యాంటీన్ అందించే వ్యక్తి వద్ద ఇంత డబ్బు ఎక్కడిదని,

నీకు గంజాయి అమ్మకాలు జరిపితేనే ఈ డబ్బంతా వచ్చిందా అని ఎక్సైజ్ పోలీసులు ప్రశ్నిస్తున్నప్పుడు నిందితుడు సమాధానం ఇవ్వలేని పక్షంలో నిందితుడి పై మరింత లోతుగా విచారిస్తున్నట్లు హైదరాబాద్ ఎక్సైజ్ సూపర్డెంట్ విజయ్ భాస్కర్ గౌడ్ తెలిపారు.

గంజాయి, నగదు తో పాటు డిజిటల్ వేయింగ్ మిషన్లు రెండు, పాలిథిన్ కవర్లు మొబైల్ లను సీజ్ చేశారు.

గంజాయిని నగదును మలక్పేట్ ఎక్సైజ్ స్టేషన్లో అప్పగించినట్లు ఎస్ విజయభాస్కర్ గౌడ్ తెలిపారు.

ఈ దాడిలో సీఐ మలక్పేట్ నరేందర్ ఎస్సై ఫాతిమా సిబ్బంది పాల్గొన్నారు.

మద్యాన్ని కల్తీ చేస్తున్న వ్యక్తి అరెస్ట్..

లిక్కర్ మార్ట్ ను సీజ్ ఎక్సైజ్ డిటిఎస్ టీం.

హైదరాబాదు నవంబర్ 18 జన తెలంగాణ



ఓ జి లిక్కర్ మార్ట్ లో మద్యం అమ్మకాలు జరపకుండా లిక్కర్ మూతలు తీసి బాటిల్లో మద్యం కొద్దిపాటిగా తీసి, తీసిన మద్యానికి బదులు నీటిని చీప్ లిక్కర్ను కలిపి అమ్మకాలు జరుపుతున్న మద్యం షాపు యజమాని గంధం ప్రవీణ్ గౌడ్ ను ఎక్సైజ్ డిటిఎఫ్ సిబ్బంది నిజాంపేట్ లో పట్టుకున్నారు.

వివిధ రకాలైనటువంటి ప్రీమియం మీడియం లిక్కర్లో ఈ కల్తీ చేస్తున్న వ్యక్తిని అరెస్ట్ చేశారు.

వివిధ రకాలైనటువంటి మద్యం బాటిల్లను కల్తీ చేస్తున్నటువంటి వాటిని సీజ్ చేసి వాటిని, నిందితుడిని నిజాంపేట్ ఎక్సైజ్ స్టేషన్లో అప్పగించినట్లు డిటిఎఫ్ సీఐ వెంకట్ రెడ్డి ఎస్ఐ పురుషోత్తం తెలిపారు.

ఏపీ సాగర్ ను చెరబడుతుంటే ముఖ్యమంత్రిగా ఏం చేస్తున్నావ్

రేవంత్ రెడ్డిపై తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత ఫైర్

హైదరాబాద్ : నవంబర్ 18 జన తెలంగాణ

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నాగార్జున సాగర్ ను చెరబట్టి గుట్టు చప్పుడు కాకుండా టన్నెల్ ప్రాజెక్టు నిర్మిస్తుంటే రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఏం చేస్తున్నావని రేవంత్ రెడ్డి పై తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత ఫైర్ అయ్యారు. నాగార్జున సాగర్ నుంచి ఏపీ చేపట్టిన అక్రమ ప్రాజెక్టుపై ఎక్స్ (ట్విట్టర్) వేదికగా బుధవారం కవిత స్పందించారు. నాగార్జున సాగర్ డెడ్ స్టోరేజీ నుంచి అక్రమంగా నీటిని తరలించేందుకు ఏపీ భారీ టన్నెల్ ప్రాజెక్టు చేపట్టినా తెలంగాణ ప్రభుత్వం ఎందుకు మౌనంగా ఉందో చెప్పాలని నిలదీశారు. రేవంత్ రెడ్డి అనుమతితోనే ఏపీ ప్రభుత్వం ఈ టన్నెల్ ప్రాజెక్టును చేపట్టిందా అని ప్రశ్నించారు. ఏపీ ప్రభుత్వం ఇంత భారీ ఎత్తున ప్రాజెక్టు పనులు చేస్తున్నా తెలంగాణ ప్రభుత్వానికి కనీస సమాచారం లేదు అంటే నిఘా వ్యవస్థ ఏం చేస్తుందని ప్రశ్నించారు. తెలంగాణ ప్రభుత్వానికి ఏపీ అక్రమ ప్రాజెక్టుపై కనీస సమాచారం లేదంటే ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి ఒక్క క్షణం కూడా పదవిలో ఉండడానికి అర్హుడు కాడని స్పష్టం చేశారు. కేంద్రంపై ఒత్తిడి పెంచి ఏపీ చేపట్టిన అక్రమ ప్రాజెక్టు నిర్మాణ పనులను అడ్డుకోవాలని డిమాండ్ చేశారు.

కేటీఆర్ పై ఫైరైన భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి

హైదరాబాద్ నవంబర్ 18 జన తెలంగాణ

తెలంగాణ రాష్ట్ర సాధనలో సోనియా గాంధీ పాత్రను ప్రశ్నిస్తూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన వ్యాఖ్యలను ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ఖండించారు. ఆంధ్ర ప్రాంతం నుంచి 32 మందికి పైగా ఎంపీలు ఉన్నప్పటికీ, ఇచ్చిన మాటకు కట్టుబడి యూపీఏ భాగస్వామ్య పక్షాలను ఒప్పించి సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేశారని ఆయన గుర్తు చేశారు.

రాష్ట్ర ఏర్పాటు తర్వాత కేసీఆర్ కుటుంబంలోని ఐదుగురు సభ్యులు సోనియా గాంధీని కలిసి కృతజ్ఞతలు తెలిపారని ఎంపీ పేర్కొన్నారు.

దళితుడిని ముఖ్యమంత్రిని చేస్తానన్న హామీని పక్కన పెట్టి కేసీఆర్ ఆ పదవిని చేపట్టారని, అమెరికా ఉద్యోగం వదిలి వచ్చిన కేటీఆర్‌కు మంత్రి పదవి ఇచ్చారని విమర్శించారు.

ఒకే కుటుంబంలో ముఖ్యమంత్రి, ఇద్దరు మంత్రులు, లోక్‌సభ ఎంపీ, రాజ్యసభ ఎంపీ పదవులు దక్కాయని ఆరోపించారు.

బీఆర్ఎస్ తొమ్మిదిన్నరేళ్ల పాలనలో రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టిందని ఎంపీ విమర్శించారు.

సుమారు రూ.8 లక్షల కోట్ల అప్పులు చేయడం వల్ల, ప్రస్తుతం నెలకు రూ.8 వేల కోట్ల మేర వడ్డీ భారం పడే పరిస్థితి ఏర్పడిందని తెలిపారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం రెండున్నరేళ్లలో పేదలకు సన్నబియ్యం పంపిణీ, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి పథకాలను అమలు చేస్తోందని వివరించారు.

'మహిళా శక్తి' పథకాల ద్వారా మహిళలను ఆర్థికంగా బలోపేతం చేస్తుంటే, కేటీఆర్ వాటిపై వ్యంగ్య వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు.

రాష్ట్రంలోని కోటికి పైగా కుటుంబాలకు రూ.5 లక్షల బీమా పథకాన్ని అందిస్తున్నట్లు ఎంపీ వెల్లడించారు.

నవంబర్ 19న సిద్దిపేటలో నిర్వహించే భారీ బహిరంగ సభలో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈ పథకాన్ని బీఆర్ఎస్ నాయకులు కూడా స్వాగతించాలని, అవసరమైతే కేటీఆర్ కుటుంబ సభ్యులు సైతం దీనిని పొందవచ్చని అన్నారు.

చేర్యాలలో జరిగిన పెన్షన్ ప్రొసీడింగ్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని బీఆర్ఎస్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి రాజకీయ రసాభాస చేసేందుకు ప్రయత్నించారని ఎంపీ ఆగ్రహం వ్యక్తం చేశారు రోజువారీ ప్రెస్‌మీట్లు, ట్వీట్లతో ప్రభుత్వంపై విమర్శలు చేస్తూ ప్రజలకు మేలు చేసే కార్యక్రమాలను అడ్డుకోవడం బీఆర్ఎస్ మానుకోవాలని సూచించారు. ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎంపీ స్పష్టం చేశారు.

టీజీఎస్ ఆర్టీసీ నూతన వైస్ చైర్మన్ డ మేనేజింగ్ డైరెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ అనిల్ కుమార్

హైదరాబాద్ నవంబర్ 18 జన తెలంగాణ



హైదరాబాద్‌లోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో బుధవారం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు గారిని మర్యాదపూర్వకంగా కలిశారు.

ఈ సందర్భంగా టీజీఎస్ ఆర్టీసీ సంస్థ ప్రస్తుత పరిస్థితి, సంస్థ అభివృద్ధి, ప్రయాణికులకు మెరుగైన రవాణా సౌకర్యాల కల్పన, సంస్థను మరింత బలోపేతం చేసే చర్యలు తదితర అంశాలపై ఇరువురు చర్చించారు.

ఆర్టీసీ సేవలను మరింత సమర్థవంతంగా ప్రజలకు అందించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై కూడా ఈ సమావేశంలో అభిప్రాయాలను పంచుకున్నారు.

త్వరలో అన్ని వార్డుల్లో అభివృద్ధి పనులు మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య

పెద్దపల్లి నవంబర్ 18 జన తెలంగాణ

శానిటేషన్ స్పెషల్ డ్రైవ్ లో భాగంగా ఈరోజు 12 13వ వార్డులో మున్సిపల్ చైర్మన్ నూగిళ్ల మల్లయ్య స్థానిక కౌన్సిలర్లు దొడ్డుపల్లి జగదీష్ పాగల శ్రీకాంత్ గార్లతో కలిసి పర్యటించడం జరిగింది ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ డ ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు గారి ఆధ్వర్యంలో పట్టణంలోని 36వార్డులో అభివృద్ధి కార్యక్రమలు చేపడుతున్నామని అన్ని వార్డులో సీసీ డ్రైనేజ్ సీసీ రోడ్లు, అవసరం ఉన్న చోట (ఖ+ణ)అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణాలు చేపడతామని అన్నారు ఓపెన్ ప్లాట్లో చెట్లు, పిచ్చి మొక్కలు లేకుండా ప్లాట్ యజమానులు తగిన చర్యలు తీసుకోవాలని అలాగే మురికి కాలువలో గాని రోడ్లపైన చెత్త వేయకూడదాని విజిల్ వేసుకుంటూ వచ్చే మా మున్సిపల్ సిబ్బందికి అందచేయాలని అన్నారు మీఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని మా మున్సిపల్ సిబ్బందికి సహకరించలని అన్నారు వార్డులో ఉన్నటువంటి అభివృద్ధి పనులను కూడా అతి త్వరలో ప్రారంభించడానికి సన్నాహాలు చేస్తున్నామని చైర్మన్ నూగిల్ల మల్లయ్య అన్నారు ఈకార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ ఆరెపల్లి సురేందర్,వార్డ్ ఆఫీసర్లు సాగర్,స్వరూప,సానిటరీ ఇన్స్పెక్టర్ పులిపాక రాజు, ఎలక్ట్రిషన్ సత్యం,శ్రీకాంత్,వాటర్ సప్లై లైన్ మెన్లు ప్రశాంత్,ఆనంద్,వార్డ్ ప్రజలు పాల్గొన్నారు.

RNI NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక
గురువారం నవంబర్ 19, 2026

రేపటిహైటెక్స్ లో మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి

హైదరాబాద్ నవంబర్ 18 జన తెలంగాణ

1.రేపటి నుండి 22వరకు హైదరాబాద్, హైటెక్స్ వేదికగా 85వ ఇండియన్ రోడ్స్ కాంగ్రెస్ సమావేశాలు జరుగనున్నాయి. ఈ ప్రతిష్టాత్మక ×=జ సమావేశాలకు మన తెలంగాణ ఆతిథ్యం ఇవ్వడం మనందరికి గర్వకారణం.

ఇండియన్ రోడ్ కాంగ్రెస్ సదస్సు ఈ ఏడాది తెలంగాణలో నిర్వహించాలని కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ గారిని నేను వ్యక్తిగతంగా కలిసి కోరగా వారు అంగీకారం తెలిపారు. వారికి నా తరుపున, రాష్ట్ర ప్రభుత్వం తరుపున ప్రత్యేక ధన్యవాదాలు

2. నేడు ఉదయం 11 :30 గంటలకు కేంద్ర రోడ్డు రవాణా,రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ సమావేశాలను ప్రారంభిస్తారు.

3. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క,రాష్ట్రానికి చెందిన కేంద్ర మంత్రులు,ఇతర రాష్ట్రాల మంత్రులు, ఎంపీలు ప్రముఖులు పాల్గొంటారు.

4. ఓవర్ ఆల్ గా ఈ సమావేశంలో వివిధ రాష్ట్రాల నుంచి రోడ్లు, హైవేల రంగానికి చెందిన నిపుణులు, ఇంజినీర్లు, అధికారులు, పరిశ్రమల ప్రతినిధులు 3500 మంది ప్రతినిధులు పాల్గొననున్నారు.

మా ప్రధాన ఉద్దేశం తెలంగాణ అభివృద్ధి..

రాజకీయాలకు అతీతంగా తెలంగాణ అభివృద్ధి కోసం అందర్నీ కలుపుకొని పనిచేస్తున్నాం.

ఇండియన్ రోడ్ కాంగ్రెస్ విషయానికి వస్తె....

5. ఇండియన్ రోడ్ కాంగ్రెస్ 1934 సంవత్సరంలో ఏర్పాటు చేయబడింది. ఇప్పటివరకు 6 సార్లు హైదరాబాద్ వేదికగా ఇండియన్ రోడ్ కాంగ్రెస్ సమావేశాలు జరిగాయి.ఇప్పుడు 7వ సారి జరుగుతుంది.

1. స్వాతంత్రానికి పూర్వం దక్కన్ సంస్థానం కాలంలో 1938 లో 4వ ×=జ మొదటిసారిగా హైదరాబాద్ లో జరిగింది.

2.దేశానికి స్వతంత్రం వచ్చిన తరువాత 1959లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 23వ ×=జ హైదరాబాద్‌లో జరిగింది.

3.1976 లో 36వ ×=జ

4.1987 లో 47వ ×=జ

5.1999 లో 59వ ×=జ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కాలంలో చివరిసారిగా హైదరాబాద్‌లో జరిగింది.

6.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత తొలిసారిగా హైదరాబాద్ లో 77వ ×=జ 2016 లో జరిగింది.

7.ప్రస్తుతం 85వ ×=జ రేపటి నుండి అంటే 19--22 వరకు జరుగుతుంది.

5.ఇండియన్ రోడ్ కాంగ్రెస్ ఏర్పాటైనప్పటినుండి దేశంలో రోడ్లు, వంతెనల అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తోంది.రోడ్ల నిర్మాణంలో నాణ్యత, భద్రత, కొత్త టెక్నాలజీల వినియోగం వంటి అంశాల్లో ఎన్నో మంచి మార్పులకు ఈ సంస్థ కారణమైంది.

ఈసారి హైటెక్స్ వేదికగా సమావేశంలో పర్యావరణానికి అనుకూలమైన రోడ్ల నిర్మాణం, వాతావరణ మార్పులను తట్టుకునేలా మౌలిక సదుపాయాల అభివృద్ధి, డిజిటల్ టెక్నాలజీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఎలక్ట్రిక్ వాహనాలు, ఆధునిక రవాణా వ్యవస్థలు వంటి ముఖ్యమైన అంశాలపై పానల్ డిస్కషన్ జరగనున్నాయి.

ముఖ్యంగా "=అస్త్రఖ్ఖ్ శీ ఔశ్రీఎ" - ప్రతి ఒక్కరికీ సురక్షితంగా నడిచే హక్కు అంశంపై ప్యానల్ డిస్కర్షన్లో భాగంగా చర్చ జరగనుంది.

6.తెలంగాణలో రోడ్ల వ్యవస్థను మరింత బలోపేతం చేయడమే మా ప్రభుత్వ లక్ష్యం.ఇందులో భాగంగా ×=జ సమావేశాన్ని ప్రారంభించిన అనంతరం తెలంగాణ రోడ్ల నిర్మాణం,రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న పలు ప్రాజెక్టులపై కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేను కలిసి ×=జ వేదికగా సమీక్ష సమావేశం నిర్వహిస్తాం.

7.రాష్ట్రంలో పెరుగుతున్న పరిశ్రమలు, వ్యాపారాలు, పట్టణాలకు అనుగుణంగా మంచి రోడ్లు, మెరుగైన కనెక్టివిటీ కల్పించాలి.ఇందులో భాగంగా 2026--27 బడ్జెట్‌లో రోడ్లు, బ్రిడ్జిల కోసం ?5,677 కోట్లు కేటాయించుకున్నాం.రోడ్ల అభివృద్ధికి ప్రభుత్వం ఎంత ప్రాధాన్యత ఇస్తుందో కేటాయింపులే నిదర్శనం

8.రాష్ట్రంలో రీజినల్ రింగ్ రోడ్, హైదరాబాద్--విజయవాడ హైవే విస్తరణ, హైదరాబాద్ ఎలివేటెడ్ కారిడార్ వంటి కీలక ప్రాజెక్టులపై దృష్టి పెట్టాం.

9.ఫ్యూచర్ సిటీ--బందర్ పోర్ట్ గ్రీన్‌ఫీల్డ్ హైవే, చీఎ-167 అభివృద్ధి, కరీంనగర్--వరంగల్ హైవే, నూవీ పద్ధతిలో గ్రామీణ రోడ్ల నిర్మాణం వంటి పనులు కూడా ముఖ్యమైనవి.

10.ఈ రోడ్లు పూర్తయితే హైదరాబాద్‌తో పాటు రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలకు పారిశ్రామిక రంగం వేగంగా విస్తరిస్తుంది.కొత్తగా అభివృద్ధి చెందుతున్న పట్టణాల మధ్య కనెక్టివిటీ మెరుగుపడుతుంది.రవాణా సులభమవుతుంది. పెట్టుబడులు,పరిశ్రమలు, ఉద్యోగ అవకాశాలు పెరుగుతాయి.

11.మంచి రోడ్లు ఉంటేనే రైతులు తమ పంటలను మార్కెట్లకు త్వరగా తీసుకెళ్లగలుగుతారు. పరిశ్రమలు తమ ఉత్పత్తులను సులభంగా రవాణా చేయగలుగుతాయి. ప్రజలకు ప్రయాణ సమయం,ఖర్చు తగ్గుతుంది.

12.రోడ్లను అభివృద్ధి చేయటం వల్ల రాష్ట్రం ఆర్థికంగా అభివృద్ధి చెంది 2025--26లో రాష్ట్ర +ూణూ సుమారు ?17.82 లక్షల కోట్లకు చేరింది.

13.తెలంగాణ రైజింగ్--2047 లక్ష్యంలో భాగంగా 2034 నాటికి ఒక ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా, 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తెలంగాణను తీర్చిదిద్దాలని లక్ష్యంగా పెట్టుకున్నాం.

14.ఈ లక్ష్యాలను చేరుకోవాలంటే రోడ్లు, హైవేలు, ఇతర మౌలిక సదుపాయాలు చాలా ముఖ్యం. హైదరాబాద్‌తో పాటు అన్ని జిల్లాలకు మంచి రోడ్డు కనెక్టివిటీ ఉండాలి.

15.85వ ఇండియన్ రోడ్స్ కాంగ్రెస్ సమావేశాల ద్వారా దేశవిదేశాల నిపుణుల అనుభవం, కొత్త టెక్నాలజీ మన రాష్ట్రానికి ఉపయోగపడుతుంది.

16.ఈ సమావేశాల్లో ూ×, ణఅస్త్రఖ్ఖ్ శ్రీ ువఎష్ట్రఅశీశ్రీశీస్త్రఎ, =శ్ఘీఎ ఝుటవ్ఎ, +తీవవఅ =శ్ఘీఎం, జశ్రీఅఎఘ్వ- =వంఅశ్రీఅవఖ్ =శ్ఘీఎం, ఆధునిక నిర్మాణ పద్ధతులపై చర్చలు జరుగుతాయనీ

17.ఈ సదస్సులో సుమారు 400 ఎగ్జిబిషన్ స్టాళ్లు, 19 టెక్నికల్ సెషన్లు ఉంటాయి. కొత్త టెక్నాలజీ, యంత్రాలు, నిర్మాణ పద్ధతులను తెలుసుకునే అవకాశం ఉంటుంది.

18.తెలంగాణలో జరుగుతున్న రోడ్లు, బ్రిడ్జిలు, ఇతర మౌలిక సదుపాయాల పనులను తెలంగాణ పెవిలియన్ ద్వారా ప్రతినిధులకు చూపిస్తాం.దీని ద్వారా రాష్ట్రంలో పెట్టుబడులు,టెక్నాలజీ భాగస్వామ్యాలకు అవకాశం ఉంటుంది.

19.మెరుగైన కనెక్టివిటీ ఉంటేనే పెట్టుబడులు పెరిగి నూతన పరిశ్రమలు ఏర్పాటు అయ్యి ఉద్యోగ అవకాశాలు మెరుగుపడతాయి. తద్వారా తెలంగాణ రైజింగ్ లక్ష్యాన్ని చేరుకుంటాం.ఈలక్ష్యం చేరుకోవడంలో రోడ్ల శాఖ కీలక పాత్ర పోషిస్తుంది. అని తెలిపారు

ఏవీజీసీ-ఎక్స్ఆర్ రంగానికి తెలంగాణలో అపార అవకాశాలు

హైదరాబాద్‌ను అంతర్జాతీయ క్రియేటివ్ హబ్‌గా తీర్చిదిద్దుతాం: మంత్రి జూపల్లి

ఇన్వెస్ట్ తెలంగాణ- గ్లోబల్ సమ్మిట్; ఇండియా జాయ్-2026ను పెట్టుబడులు, భాగస్వామ్యాలు, యువ ప్రతిభకు వేదికగా నిలపాలని మంత్రి జూపల్లి కృష్ణారావు పిలుపు

హైదరాబాద్, నవంబరు 18: జన తెలంగాణ

యానిమేషన్, విజువల్ ఎఫెక్ట్స్, గేమింగ్, కామిక్స్, ఎక్స్‌టెండెడ్ రియాలిటీ (ఏవీజీసీ-ఎక్స్ఆర్) రంగాన్ని మరింత బలోపేతం చేయడంతోపాటు, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు, ప్రపంచస్థాయి పెట్టుబడులను ఆకర్షించేందుకు తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తోందని పర్యాటక, సాంస్కృతిక, ఎక్సైజ్ శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు.

హైదరాబాద్ గోల్ఫ్ క్లబ్‌లో బుధవారం పరిశ్రమ ప్రముఖులతో నిర్వహించిన ఏవీజీసీ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. తెలంగాణ రైజింగ్-2047 లక్ష్యాల సాధనలో ఏవీజీసీ-ఎక్స్ఆర్, పర్యాటక రంగాలు కీలక పాత్ర పోషిస్తాయని చెప్పారు. 2034 నాటికి లక్ష కోట్ల డాలర్ల ఆర్థిక వ్యవస్థగా, 2047 నాటికి మూడు లక్షల కోట్ల డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తెలంగాణను తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు.

తెలుగు సినిమా ఇప్పటికే దేశవ్యాప్తంగా గుర్తింపు పొందిందని, యానిమేషన్, విజువల్ ఎఫెక్ట్స్, గేమింగ్, డిజైన్, ఆధునిక సృజనాత్మక సాంకేతిక రంగాల్లోనూ హైదరాబాద్‌కు మంచి ప్రతిభ, అనుభవం ఉన్నాయని మంత్రి పేర్కొన్నారు. ఈ బలాలను మరింత విస్తరించి, యువత తమ సృజనాత్మక ఆలోచనలకు రూపమిచ్చేలా, సొంతంగా కొత్త ప్రాజెక్టులు రూపొందించేలా రాష్ట్రంలోనే మరిన్ని అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు.

డిసెంబరు 7 నుంచి 13 వరకు భారత్ ఫ్యూచర్ సిటీలో ఇండియా జాయ్-2026 నిర్వహించనున్నట్లు తెలిపారు. డిసెంబరు 7 నుంచి 9 వరకు జరిగే ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ లో భాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. సృజనాత్మక పరిశ్రమలు, సాంకేతిక సంస్థలు, పెట్టుబడిదారులు, యువ ప్రతిభావంతులకు ఈ కార్యక్రమాలు ఉమ్మడి వేదికగా నిలుస్తాయన్నారు.

తెలంగాణలోని ఆరు ప్రత్యేక పర్యాటక ప్రాంతాలైన ఆధ్యాత్మిక, వారసత్వ, ఎకో-వెల్‌నెస్, హస్తకళలు, జల పర్యాటక, బౌద్ధ పర్యాటక సర్క్యూట్ల అభివృద్ధిలో ఏవీజీసీ, ఎక్స్ఆర్ సంస్థలు భాగస్వాములు కావాలని మంత్రి పిలుపునిచ్చారు. ఆగ్మెంటెడ్ రియాలిటీ, వర్చువల్ రియాలిటీ వంటి ఆధునిక సాంకేతికతలను వినియోగించి రాష్ట్ర చారిత్రక, సాంస్కృతిక వారసత్వాన్ని కొత్త అనుభూతులతో ప్రపంచానికి పరిచయం చేయవచ్చన్నారు.

ఏడు రోజులపాటు జరిగే ఇండియా జాయ్-2026కు 80 వేల మందికి పైగా బీ2సీ సందర్శకులు, 8,500 మందికి పైగా బీ2బీ ప్రతినిధులు, 20కి పైగా దేశాల నుంచి వచ్చే ప్రతినిధులు పాల్గొంటారని చెప్పారు.

యానిమేషన్, విజువల్ ఎఫెక్ట్స్, గేమింగ్, కామిక్స్, సినిమా, డిజిటల్ కంటెంట్, ఈ-స్పోర్ట్స్, డిజైన్, ఆధునిక సృజనాత్మక సాంకేతిక రంగాలకు ఈ కార్యక్రమం వేదికగా నిలుస్తుందన్నారు. 'ఎడ్యుకేట్, ఎగ్జిబిట్, ఎక్స్‌పీరియన్స్, ఎంజాయ్' అనే నాలుగు ప్రధాన అంశాలతో విజ్ఞానం, ప్రతిభ ప్రదర్శన, సాంకేతిక అనుభవం, వినోదానికి అవకాశం కల్పించనున్నట్లు వివరించారు.

ఇండియా జాయ్ విజయవంతం కావడంలో పరిశ్రమ వర్గాల భాగస్వామ్యం కీలకమని మంత్రి పేర్కొన్నారు. స్టూడియోలు, కంపెనీలు తమ ప్రాజెక్టులు, సాంకేతికతలు, సృజనాత్మక పనితీరును ప్రదర్శించాలని కోరారు. పరిశ్రమల సంఘాలు తెలంగాణతోపాటు ఇతర రాష్ట్రాల్లోని తమ సభ్యులను భాగస్వాములను చేయాలని, దేశవిదేశాల నుంచి ప్రముఖ సంస్థలు, సృజనకారులు, నిపుణులను ఆహ్వానించాలని సూచించారు.

విశ్వవిద్యాలయాలు, కళాశాలలు, ఫిల్మ్ స్కూళ్లు, యానిమేషన్, గేమింగ్ సంస్థలు తమ విద్యార్థులు, అధ్యాపకులు పెద్ద సంఖ్యలో పాల్గొనేలా ప్రోత్సహించాలని కోరారు. విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శించడంతోపాటు పరిశ్రమ నిపుణులతో నేరుగా మాట్లాడి, భవిష్యత్తు ఉపాధి అవకాశాలపై అవగాహన పెంచుకోవాలని అన్నారు.

కృత్రిమ మేధ (ఏఐ) కారణంగా వస్తున్న మార్పులను ప్రస్తావిస్తూ, తెలంగాణ ఆర్థిక వ్యవస్థను మరింత వైవిధ్యభరితంగా, భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా తీర్చిదిద్దడంలో ఏవీజీసీ-ఎక్స్ఆర్ రంగాన్ని వ్యూహాత్మక రంగంగా అభివృద్ధి చేయాలని మంత్రి పేర్కొన్నారు.

ఇండియా జాయ్ విజయాన్ని కేవలం కార్యక్రమం నిర్వహణ, సందర్శకుల సంఖ్యతోనే అంచనా వేయరాదని, దాని ద్వారా ఏర్పడే కొత్త వ్యాపార అవకాశాలు, పెట్టుబడి చర్చలు, భాగస్వామ్యాలు, స్థానిక స్టూడియోలకు లభించే అవకాశాలే అసలైన ఫలితాలని అన్నారు. ఈ దిశగా పరిశ్రమ ప్రముఖులు, సృజనకారులు, విద్యాసంస్థలు, కార్యక్రమ భాగస్వాములు చొరవ చూపాలని కోరారు.

ఇండియా జాయ్ నిర్వాహకులు, పరిశ్రమ భాగస్వాములు చేస్తున్న కృషిని మంత్రి ఈ సందర్భంగా అభినందించారు. ప్రతి సంస్థ తమవంతుగా కనీసం ఒక కార్యక్రమాన్ని చేపట్టాలని సూచించారు. ప్రాజెక్టుల ప్రదర్శన, ప్రత్యేక సెషన్ల నిర్వహణ, విద్యార్థి బృందాల భాగస్వామ్యం, అంతర్జాతీయ అతిథుల ఆహ్వానం లేదా పరిశ్రమ ప్రతినిధుల బృందాలను తీసుకురావడంలో సహకరించాలని పిలుపునిచ్చారు.

ప్రపంచస్థాయి భాగస్వామ్యాలు, పెట్టుబడులను ఆకర్షించేందుకు అవసరమైన మౌలిక సదుపాయాలు, స్థిరమైన విధానాలు, సృజనాత్మక ప్రతిభ తెలంగాణలో ఉన్నాయని మంత్రి తెలిపారు. ప్రభుత్వం, పరిశ్రమలు సమన్వయంతో పనిచేసి ఇండియా జాయ్-2026, ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్‌లను అంతర్జాతీయ స్థాయిలో విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

ఈ సమావేశంలో పర్యాటక శాఖ డైరెక్టర్ లక్ష్మణ్ రంజిత్ నాయక్, గ్రీన్ గోల్డ్ యానిమేషన్ డైరెక్టర్ టోమాజ్ వాల్జాక్, గ్రీన్ గోల్డ్ యానిమేషన్ సీఎంఓ భరత్ లక్ష్మీపతి, సాఫ్ట్‌వేర్ టెక్నాలజీ పార్క్స్ ఆఫ్ ఇండియా (ూూ×) డైరెక్టర్ కవిత, రోటోమేకర్ సీఈఓ, టీవీఏజీఏ జనరల్ సెక్రటరీ, ఇండియాజాయ్ సహ వ్యవస్థాపకుడు మైక్ యాతం, పర్పుల్‌టాక్ సీటీఓ వంశీ, ప్రముఖ సినిమాటోగ్రాఫర్ కె. కె. సెంథిల్ కుమార్, ఎక్స్పీరియం చైర్మన్ రాందేవ్, ఇన్వెస్ట్ తెలంగాణ ఏవీజీసీ డ ఆరెంజ్ ఎకానమీ డైరెక్టర్ వల్లభి ఏ., తదితరులు పాల్గొన్నారు.

సీఎం సభను విజయవంతం చేయాలి

'సిద్దిపేటలో ఇందిరమ్మ విగ్రహం నుంచి సభాస్థలికి పాదయాత్రగా సీఎం

గనుల శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి

హైదరాబాద్ నవంబర్ 18:జన తెలంగాణ



సిద్దిపేటలో నిర్వహించనున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బహిరంగ సభను విజయవంతం చేయాలని శక్తి, గనుల శాఖ మంత్రి డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి ప్రజలకు పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా నిర్వహించే సభకు ప్రజలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలిరావాలని కోరారు.

ముఖ్యమంత్రి పల్గొనే బహిరంగ సభా ప్రాంగణాన్ని మంత్రి వివేక్ వెంకటస్వామి బుధవారం సందర్శించారు. సభ ఏర్పాట్లను పరిశీలించి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడారు. గురువారం సాయంత్రం 4 గంటలకు ముఖ్యమంత్రి హెలికాప్టర్ ద్వారా సిద్దిపేటకు చేరుకుంటారని తెలిపారు. అక్కడి నుంచి ముస్తాబాద్ చౌరస్తాలో ఇందిరాగాంధీ విగ్రహానికి పూలమాల వేసి, రెండు కిలోమీటర్ల మేర పాదయాత్రగా సభా ప్రాంగణానికి చేరుకుంటారని వివరించారు.

ఇందిరమ్మ కుటుంబ బీమా పథకాన్ని ముఖ్యమంత్రి ప్రారంభించనున్నారని తెలిపారు. అలాగే ఇందిరమ్మ చీరల పంపిణీతో పాటు జిల్లాలో చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభిస్తారని తెలిపారు. అనంతరం బహిరంగ సభలో ప్రజలనుద్దేశించి ప్రసంగించి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తారని చెప్పారు.

ముఖ్యమంత్రి పర్యటన, సభకు పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరుకానున్న నేపథ్యంలో అధికారులు సమన్వయంతో పనిచేయాలని మంత్రి సూచించారు. సభకు వచ్చే ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పటిష్ట ఏర్పాట్లు చేయాలన్నారు. ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవడంతో పాటు తాగునీరు, విద్యుత్ తదితర మౌలిక సదుపాయాలను పూర్తిస్థాయిలో కల్పించాలని ఆదేశించారు.

సీఎం సభను విజయవంతం చేయడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ఈ సభ వేదికగా

వెంకీర్యాలలో మాసయ్య గౌడ్ ప్రథమ వర్ధంతి.. నివాళులర్పించిన అంజయ్య యాదవ్



రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం కొందుర్గ్ మండలం వెంకీర్యాల గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ మాసయ్య గౌడ్ ప్రథమ వర్ధంతి కార్యక్రమం గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్, మాసయ్య గౌడ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మాసయ్య గౌడ్ గ్రామాభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి ఎంతో కృషి చేశారని, ఆయన సేవలు చిరస్మరణీయమని గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ రాజేష్ పటేల్, మాజీ సర్పంచులు రాజరామేశ్వర్ రెడ్డి, గోవిందు, భీమయ్య, రాములు నర్సింలు, దర్గా రామచంద్రయ్య, లింగం గౌడ్, అబ్దుల్ కలాం, కుమార్ నాయక్, బుడ్డోళ్ళ జంగయ్య తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

తార్నాకలో నూతన మణప్పురం గోల్డ్ ఫైనాన్స్ కార్యాలయం ప్రారంభం

ప్రారంభించిన సికింద్రాబాద్ ఎమ్మెల్యే తనయుడు, యువ నాయకుడు తీగుల రామేశ్వర్ గౌడ్



తార్నాక: సికింద్రాబాద్ నియోజకవర్గ పరిధిలోని తార్నాక డివిజన్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన మణప్పురం గోల్డ్ ఫైనాన్స్ కార్యాలయాన్ని సికింద్రాబాద్ ఎమ్మెల్యే తనయుడు, యువ నాయకుడు టి. రామేశ్వర్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్యాలయ నిర్వాహకులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. అనంతరం టి. రామేశ్వర్ గౌడ్ మాట్లాడుతూ.. తార్నాక ప్రాంతంలో నూతనంగా మణప్పురం గోల్డ్ ఫైనాన్స్ కార్యాలయం ఏర్పాటు కావడం సంతోషకరమన్నారు. వ్యాపార, వాణిజ్య సంస్థలు స్థానికంగా తమ సేవలను విస్తరించడం వల్ల ప్రజలకు మరిన్ని ఆర్థిక సేవలు అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు.నూతనంగా ప్రారంభమైన ఈ కార్యాలయం ప్రజలకు మెరుగైన ఆర్థిక సేవలు అందిస్తూ మరింత అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధులకు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మణప్పురం గోల్డ్ ఫైనాన్స్ సంస్థ ప్రతినిధులు, స్థానిక నాయకులు, వ్యాపార ప్రముఖులు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉపాధ్యాయులు అయినవేళ



పండిత జవహర్ లాల్ నెహ్రూ పుట్టినరోజు సందర్భంగా దోమ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల లో స్వయం పరిపాలన దినోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థినులు శ్రీవిద్య, నాగలక్ష్మి,రాజమణి, అంజనీకుమారి, రామానుజమ్మ తదితరులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించడం జరిగింది.వివిధ పాత్రల్లో డీఈవో,ఎంఈఓ, ప్రధాన ఉపాధ్యాయులు గా అద్భుతంగా నటించడం జరిగింది.ప్రధానోపాధ్యాయులు ఈ.విజయకుమార్ మాట్లాడుతూ... చిన్నప్పటి నుంచి క్రమశిక్షణతో మంచిగా చదువుకోండి మహనీయుల ఆశయాలకు అనుగుణంగా దేశనికి పాటుపడాలని పెద్దలను గౌరవించాలని ఉపాధ్యాయులు చెప్పిన విలువలతో కూడిన విద్యను శ్రద్ధగా నేర్చుకొని ఉన్నత స్థానాలు పొందాలని సమాజం పట్ల అంకితభావంతో మెలగాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీవిద్య, నాగలక్ష్మి,రాజమణి, అంజనీకుమారి రామానుజమ్మ తదితరులు పాల్గొన్నారు.

రైతులకు తెల్లజొన్న విత్తనాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే



పరిగి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రస్తుత వర్షాభావ పరిస్థితుల దృష్ట్యా రైతులకు అండగా నిలిచి ప్రత్యామ్నాయ పంటల సాగును ప్రోత్సహించే లక్ష్యంతో తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం పరిగి ఆధ్వర్యంలో భారతీయ చిరుధాన్యాల పరిశోధనా సంస్థ సౌజన్యంతో రైతులకు తెల్లజొన్న సూటి రకం వెరైటీ విత్తనాలను పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులతో కలిసి 50 మంది రైతులకు తెల్లజొన్న విత్తనాలను పంపిణీ చేశారు.ఈకార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ కే.శ్రీనివాస్ రెడ్డి,మున్సిపల్ చైర్ పర్సన్ రజిత వెంకటేష్,మండల అధ్యక్షులు వెంకటరాములు,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అయూబ్,కౌన్సిలర్ లక్ష్మీ చంద్రయ్య,నాయకులు వెంకట్ రామ్ రెడ్డి,రవి నాయక్,సంబంధిత అధికారులు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

RN NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక

ఇందిరమ్మ కుటుంబ జీవిత భీమాతో ఆర్థిక భరోసా,

రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు





రాష్ట్రంలోని ప్రతి అర్హత కుటుంబానికి ఆర్థిక భద్రత కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు అన్నారు. బుధవారం హైదరాబాద్ నుండి ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ కుటుంబంలో సంపాదించే వ్యక్తి ఆకస్మికంగా మరణించినప్పుడు ఆ కుటుంబం ఆర్థిక ఇబ్బందులకు గురి కాకుండా 5 లక్షల రూపాయల జీవిత బీమా రక్షణ కల్పించడమే ఈ పథకం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. పథకం క్రింద ప్రతి కుటుంబంలో 18 నుంచి 59 సంవత్సరాల వయస్సు కలిగిన సంపాదించే ఒక వ్యక్తిని బీమా పరిధిలోకి తీసుకోవాలని, కుటుంబంలో ఒకరి కంటే ఎక్కువ మంది సంపాదిస్తున్నట్లయితే ఎవరిని బీమా పరిధిలోకి తీసుకోవాలనేది కుటుంబ సభ్యులే నిర్ణయించుకునే అవకాశం కల్పించాలని తెలిపారు. కుల, మత, ఆదాయ భేదాలు లేకుండా అర్హులైన కుటుంబాలకు పథకం ప్రయోజనం అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. బీమా ప్రీమియం మొత్తాన్ని ప్రభుత్వమే భరించనున్నందున లబ్ధిదారులపై ఎలాంటి ఆర్థిక భారం ఉండదని తెలిపారు. నమోదు ప్రక్రియలో భాగంగా గ్రామాలు, పట్టణాలు, వార్డుల వారీగా ప్రత్యేక సహాయక నమోదు శిబిరాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. రేషన్ కార్డుల వివరాల ఆధారంగా కుటుంబాలను గుర్తించడంతో పాటు, రేషన్ కార్డులలో పేర్లు లేని వారు, రేషన్ కార్డులు లేని కుటుంబాలకు కూడా ప్రత్యేక దరఖాస్తు విధానం ద్వారా నమోదు అవకాశం కల్పించాలని సూచించారు. బీమా పొందే వ్యక్తి వివరాలు, ఆధార్ ఆధారిత పుట్టిన తేదీ, కుటుంబ సభ్యులు, నామినీల వివరాలను తప్పులు లేకుండా నమోదు చేయాలని, ఒకరి కంటే ఎక్కువ మంది నామినీలను ఎంపిక చేసుకునే అవకాశం ఉన్నందున వారికి అందే వాటాలను స్పష్టంగా నమోదు చేయాలని తెలిపారు. మీ సేవ కేంద్రాల ద్వారా దరఖాస్తుల నమోదు, అవసరమైన సేవలు అందుబాటులో ఉంచడం జరుగుతుందని తెలిపారు.

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ మంచిర్యాల జిల్లాలో పథకం అమలుకు జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ను నోడల్ అధికారిగా నియమించడం జరుగుతుందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలో మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, పట్టణ ప్రాంతాలలో మున్సిపాలిటీల ఆధ్వర్యంలో నమోదు ప్రక్రియ చేపట్టడం జరుగుతుందని వివరించారు. పథకం విజయవంతంగా అమలు చేసేందుకు ప్రజాప్రతినిధులతో ప్రత్యేక సమావేశాలు నిర్వహిస్తామని, మండల స్థాయి అధికారులు, వార్డు అధికారులకు ప్రభుత్వం నిర్దేశించిన ఎస్ఓపిపై శిక్షణ అందించడం జరుగుతుందని తెలిపారు. నమోదు ప్రక్రియను సులభతరం చేసేందుకు మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మున్సిపాలిటీలకు ప్రత్యేక లాగిన్ సదుపాయం కల్పించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో ప్రతి నమోదు శిబిరంలో ఇంటర్నెట్ కనెక్షన్, ప్రింటర్, స్కానర్ వంటి అవసరమైన సాంకేతిక సదుపాయాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. 2 గ్రామాలు మినహా మిగిలిన అన్ని గ్రామాలలో శిబిరాల ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని, మిగిలిన 2 గ్రామాలలో ముందుగా నింపిన దరఖాస్తు ఫారాలను శిబిరాలలో అందుబాటులో ఉంచడం జరుగుతుందని తెలిపారు. ప్రజాప్రతినిధులు, గ్రామపంచాయతీ సిబ్బంది, మున్సిపల్ అధికారులు, సంబంధిత శాఖల సమన్వయంతో ప్రతి అర్హత కుటుంబానికి పథకంపై అవగాహన కల్పించి, ఎవరూ మిగిలిపోకుండా నమోదు ప్రక్రియను పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

చేయూత పింఛన్లతో పేద కుటుంబాల్లో ఆనందం

మునుగోడు నియోజకవర్గంలో 3,800 మందికి పైగా నూతన పింఛన్లు మంజూరు

నాంపల్లి మండలంలోని 32 గ్రామాలకు చెందిన 651 మందికి పింఛన్ మంజూరు పత్రాల అందజేత



పేదలు వృద్ధులు దివ్యాంగులు ఒంటరి మహిళలకు ఆర్థిక భరోసా కల్పించే లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న చేయూత పింఛన్ల పథకంలో భాగంగా మునుగోడు నియోజకవర్గంలో 3,800 మందికి పైగా నూతన లబ్ధిదారులకు పింఛన్లు మంజూరయ్యాయి. మునుగోడు గట్టుప్పల్ మర్రిగూడెం నాంపల్లి చండూరు మండలాలతో పాటు చండూరు మున్సిపాలిటీ పరిధిలో ఎంపికైన లబ్ధిదారులకు పింఛన్ మంజూరు పత్రాలను అందజేశారు. బుధవారం మునుగోడు నియోజకవర్గ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పాల్గొని నూతనంగా ఎంపికైన లబ్ధిదారులకు పింఛన్ మంజూరు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా అర్హులైన పేద కుటుంబాలకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు వారి జీవనానికి ఆర్థిక భరోసాగా నిలుస్తున్నాయి.

ముఖ్యంగా నాంపల్లి మండలంలోని 32 గ్రామాలకు చెందిన 651 మంది లబ్ధిదారులకు నూతన చేయూత పింఛన్లు మంజూరు కావడం మండల ప్రజల్లో ఆనందాన్ని నింపింది. ఎన్నో రోజులుగా పింఛన్ల కోసం ఎదురుచూస్తున్న అర్హులకు పింఛన్లు మంజూరు కావడంతో లబ్ధిదారులు వారి కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ప్రతి నెలా అందే పింఛన్ వృద్ధులు దివ్యాంగులు నిరుపేదలకు నిత్యావసరాలు మందులు ఇతర కుటుంబ అవసరాలకు ఎంతగానో ఉపయోగపడనుంది. అర్హులైన పేదలకు సంక్షేమ ఫలాలు అందించాలనే ప్రభుత్వ లక్ష్యంలో భాగంగా నూతన పింఛన్ల మంజూరు పేద కుటుంబాలకు ఊరటనిచ్చింది.

ఈ సందర్భంగా నాంపల్లి మండలంలోని వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు నూతన పింఛన్ లబ్ధిదారులు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కత్తి రవీందర్ రెడ్డి గారికి హృదయపూర్వక అభినందనలు కృతజ్ఞతలు తెలియజేశారు. మండలంలోని 32 గ్రామాలకు చెందిన 651 మందికి నూతన పింఛన్లు మంజూరు కావడంపై సంతోషం వ్యక్తం చేస్తూ అర్హులైన పేదలకు సంక్షేమ పథకాలు అందించడంలో ఆయన చేస్తున్న కృషిని అభినందించారు.

మొత్తంగా మునుగోడు నియోజకవర్గంలో 3,800 మందికి పైగా నాంపల్లి మండలంలో 651 మందికి నూతన చేయూత పింఛన్లు మంజూరు కావడంతో లబ్ధిదారుల కుటుంబాల్లో సంతోషం వెల్లివిరిసింది

కుటీర పరిశ్రమలను తలపిస్తున్న గుడుంబా కేంద్రాలు....?



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పినపాక మండలంలో గుడుంబా విక్రయాలు జోరుగా సాగుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. గ్రామాలు, గిరిజన గూడేలు అనే తేడా లేకుండా పలుచోట్ల గుడుంబా విక్రయాలు కొనసాగుతుండటంతో స్థానిక ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఒకప్పుడు అరుదుగా కనిపించే గుడుంబా ఇప్పుడు చిన్నపాటి కుటీర పరిశ్రమలను తలపించేలా తయారీ, విక్రయాల వ్యవస్థ విస్తరిస్తోందని స్థానికులు చర్చించుకుంటున్నారు.గుడుంబా సులభంగా అందుబాటులో ఉండటంతో కొందరు యువత మద్యానికి బానిసలై విలువైన జీవితాలను నాశనం చేసుకుంటున్నారనే ఆవేదన వ్యక్తమవుతోంది. కుటుంబాల్లో ఆర్థిక ఇబ్బందులు, ఆరోగ్య సమస్యలు పెరిగే ప్రమాదం ఉందని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. రెండు రోజుల క్రితం పోలీసులు వాహన తనిఖీలు నిర్వహిస్తున్న సమయంలో ఓ వ్యక్తి రెండు లీటర్ల గుడుంబాతో పట్టుబడటం మండలంలో ఈ అక్రమ మద్యం లభ్యతకు నిదర్శనంగా నిలుస్తోంది.

- కిరాణా సరుకులతోనే తయారీ కేంద్రాలా..?

అడవులు, మారుమూల గిరిజన ప్రాంతాలను ఆసరాగా చేసుకుని కొందరు వ్యక్తులు స్థానికంగా లభించే పంచదార తదితర ముడి సరుకులతో గుడుంబా తయారీకి పాల్పడుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. తయారీ కేంద్రాలపై నిరంతర నిఘా లేకపోవడంతో విక్రయాలు యథేచ్ఛగా సాగుతున్నాయనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. గ్రామాల్లో గుడుంబా విక్రయాలు జరుగుతున్నా సంబంధిత శాఖల అధికారులు సమర్థవంతమైన చర్యలు తీసుకోవడం లేదని స్థానికులు అసహనం వ్యక్తం చేస్తున్నారు.

- ఎక్సైజ్ శాఖ ఇప్పటికైనా మేల్కొంటుందా...?

గుడుంబా నియంత్రణ బాధ్యత కలిగిన ఎక్సైజ్ శాఖ అధికారులు కార్యాలయాలకే పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలో పర్యటించాలని ప్రజలు కోరుతున్నారు. పినపాక మండలంలోని గిరిజన గూడేలు, ఆదివాసి గ్రామాల్లో ఆకస్మిక తనిఖీలు చేపట్టి అక్రమ తయారీ కేంద్రాలను గుర్తించాలని, గుడుంబా తయారీదారులు, విక్రయదారులపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.గుడుంబా మహమ్మారి యువత జీవితాలను బలితీసుకోకముందే అధికారులు మేల్కొని సమర్థవంతమైన చర్యలు చేపట్టాలని, ప్రజల ఆరోగ్యాన్ని కాపాడటంతో పాటు బాధిత కుటుంబాలకు అండగా నిలవాలని మండల ప్రజలు ముక్తకంఠంతో కోరుతున్నారు.

పి.ఎం. శ్రీ పాఠశాలల అభివృద్ధికి ఉత్తమ విద్యా విధానాలపై అధ్యయనం చేయాలి,

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,



ప్రధానమంత్రి శ్రీ పాఠశాలల సమగ్ర అభివృద్ధి, నాణ్యమైన విద్యాబోధన, ఆధునిక బోధనా పద్ధతులు, ఉత్తమ పాఠశాల నిర్వహణ విధానాలపై అధ్యయనం చేసి అవగాహన పెంపొందించుకోవాలని జిల్లా కలెక్టర్ శ్రీ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయం ఆవరణలో జిల్లాకు చెందిన 25 మంది పి.ఎం. శ్రీ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, సంబంధిత కో-ఆర్డినేటర్లతో కూడిన బృందం ఈ నెల 21వ తేదీ వరకు 4 రోజుల విద్యా అధ్యయన పర్యటనలో భాగంగా బెంగళూరు, మైసూరు ప్రాంతాలలోని ప్రముఖ విద్యాసంస్థల సందర్శనకు సంబంధించిన పర్యటన బస్సును జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), ఇన్‌చార్జి జిల్లా విద్యాశాఖ అధికారి పి.చంద్రయ్య తో కలిసి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ అధ్యయన పర్యటనలో భాగంగా బెంగళూరులోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్, రీజినల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎడ్యుకేషన్, మైసూరులోని రీజినల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎడ్యుకేషన్ తదితర ప్రముఖ విద్యాసంస్థలను బృందం సందర్శిస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా ఆయా విద్యాసంస్థలలో అమలవుతున్న ఆధునిక విద్యాబోధనా పద్ధతులు, పాఠశాల నాయకత్వ లక్షణాలు, విద్యా ప్రణాళికలు, వినూత్న బోధనా విధానాలు, విద్యార్థుల సామర్థ్యాల పెంపుదలతో పాటు వారి సమగ్ర అభివృద్ధికి చేపడుతున్న కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో అధ్యయనం చేస్తారని తెలిపారు. విద్యారంగంలో వస్తున్న నూతన మార్పులు, ఆధునిక బోధనా పద్ధతులు, ఉత్తమ పాఠశాల నిర్వహణ విధానాలపై ఉపాధ్యాయులు నిరంతరం అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. ఈ అధ్యయన పర్యటనలో తెలుసుకున్న అంశాలు, పొందిన అనుభవాలు, ఉత్తమ విధానాలను తమ పాఠశాలలలో సమర్థవంతంగా అమలు చేసి, పి.ఎం. శ్రీ పాఠశాలలను ఆదర్శ విద్యాసంస్థలుగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారులు, పి.ఎం. శ్రీ పాఠశాలల కో-ఆర్డినేటర్లు, 25 మంది ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

వైభవంగా శ్రీ వెంకటేశ్వర కాలనీలోని ఉప్పలమ్మ దేవాలయ విగ్రహ ప్రతిష్ఠ, కళ్యాణ మహోత్సవం

భక్తిశ్రద్ధలతో అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ, కళ్యాణోత్సవం.. పాల్గొన్న కమిటీ ప్రతినిధులు, సభ్యులు



బాలాజీనగర్‌లోని శ్రీ వెంకటేశ్వర కాలనీలో ఉన్న ఉప్పలమ్మ దేవాలయంలో విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం, అమ్మవారి కళ్యాణోత్సవం భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమిటీ చైర్మన్ మామిలా హరీష్, వైస్ చైర్మన్ ఏ. నర్సింహ, క్యాషియర్ ఎన్. హరిబాబు గౌడ్, జనరల్ సెక్రటరీ డి. మధు, జాయింట్ సెక్రటరీ ఆర్. ప్రవీణ్, ఎగ్జిక్యూటివ్ సభ్యులు మధు, ఏ. అనిల్, ఆర్. శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు.

అదేవిధంగా చీఫ్ అడ్వైజర్లు కె. రాజు గౌడ్, ఆర్.ఎస్. మహేష్, పి. కన్నారెడ్డి, యాదగిరి గౌడ్, గణేష్, జి. ప్రవీణ్ గౌడ్, పవన్ గౌడ్, మీడియా మేనేజింగ్ బాధ్యతలు నిర్వహిస్తున్న కన్నా పాల్గొన్నారు.

కమిటీ సభ్యులు ఐ. సతీష్, ఎన్. శివ గౌడ్, శ్రీకాంత్ గౌడ్, కన్నా, కళ్యాణ్, నవీన్ గౌడ్, ఎన్. శ్రీధర్ గౌడ్ తదితరులు హాజరై కార్యక్రమంలో భాగస్వాములయ్యారు.

విగ్రహ ప్రతిష్ఠాపన, అమ్మవారి కళ్యాణ మహోత్సవం భక్తులకు ఆధ్యాత్మిక ఆనందాన్ని అందించాయి. కార్యక్రమం ముగిసే వరకు కమిటీ ప్రతినిధులు, సభ్యులు పాల్గొని ఏర్పాట్లలో సహకరించారు. అనంతరం భక్తులు తీర్థప్రసాదాలు స్వీకరించారు.

రీసర్వే ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలి,

మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు,





జిల్లాలో చేపడుతున్న భూముల రీసర్వే ప్రక్రియను పకడ్బందీగా, పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు అన్నారు. బుధవారం జిల్లాలోని భీమారం మండలం మద్దికల్ గ్రామాన్ని భీమారం మండల తహసిల్దార్ ఏం. సదానందం, డిప్యూటీ తహసిల్దార్ అంజమ్మ, సర్పంచ్ లతో కలిసి సందర్శించి రీసర్వే పనుల పురోగతిని క్షేత్రస్థాయిలో సందర్శించి పనుల నిర్వహణ తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్(రెవెన్యూ) వి. రాములు, మాట్లాడుతూ భవిష్యత్తులో భూములకు సంబంధించి ఎలాంటి వివాదాలు తలెత్తకుండా ప్రభుత్వం సమర్థవంతంగా అమలు చేస్తుందని తెలిపారు. రైతులు రీసర్వే ప్రక్రియకు సహకరిస్తుండటం సంతోషంగా ఉందని తెలిపారు. పనుల నిర్వహణకు సంబంధించి అధికారులకు పలు సూచనలు చేశారు. మండలంలోని అంకుశాపూర్ గ్రామంలో నిర్వహించిన రీసర్వే గ్రామసభలో తహసిల్దార్‌తో కలిసి హాజరయ్యారు. గ్రామసభలో రీసర్వే ప్రక్రియకు సంబంధించిన అంశాలను పరిశీలించి, రైతుల భాగస్వామ్యంతో పనులను సమర్థవంతంగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.అనంతరం జైపూర్ మండల తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి రీసర్వే ప్రక్రియ, కోర్టు కేసులు, జి.ఓ. ఎం.ఎస్. నంబర్ 76, జి.ఓ. ఎం.ఎస్. నంబర్ 59, ఎస్.ఐ.ఆర్. ప్రక్రియ, భూ భారతి ఫైళ్లు, మీ- సేవ ద్వారా జారీ చేయవలసిన సర్టిఫికెట్ల పెండింగ్పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ రీసర్వే ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా నిబంధనల ప్రకారం పనులు చేపట్టాలని, పెండింగ్ అంశాలను త్వరితగతిన పరిష్కరించాలని, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా సేవలు అందించాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

క్వారీ కార్యకలాపాలకు సహకరించేందుకు రూ.13 లక్షల లంచం డిమాండ్.. ఏసీబీకి చిక్కిన మోదుగడ్డ తండా సర్పంచ్

రూ.2 లక్షలు తీసుకుంటుండగా ఖమ్మంలో రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్న వరంగల్ ఏసీబీ అధికారులు



మహబూబాబాద్ జిల్లాలో అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు లంచం తీసుకుంటున్న ఓ సర్పంచ్‌ను రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. సీరోలు మండలం మోదుగడ్డ తండా సర్పంచ్ ధరావత్ వీరు రూ.13 లక్షల లంచం డిమాండ్ చేసి, అందులో మొదటి విడతగా రూ.2 లక్షలు తీసుకుంటుండగా వరంగల్ ఏసీబీ బృందం వలపన్ని పట్టుకుంది.ఏసీబీ వివరాల ప్రకారం.. ఖమ్మంలో ఫిర్యాదుదారుకు చెందిన కార్యాలయంలో సర్పంచ్ ధరావత్ వీరు లంచం తీసుకుంటుండగా అధికారులు దాడి చేసి పట్టుకున్నారు. తొలుత రూ.30 లక్షలు లంచంగా డిమాండ్ చేసిన ఆయన, అనంతరం రూ.13 లక్షలకు ఒప్పందం కుదుర్చుకున్నట్లు ఏసీబీ వెల్లడించింది.వీ/o శారద స్టోనెక్స్, వీ/o ప్రీమియర్ గ్రానైట్స్, వీ/o రాశి గ్రానైట్స్ క్వారీల కార్యకలాపాలకు ఎలాంటి ఆటంకాలు కలగకుండా చూడటంతో పాటు గ్రానైట్ వ్యాపారం సజావుగా సాగేందుకు సహకరించేందుకు ఈ మొత్తాన్ని డిమాండ్ చేసినట్లు తెలిపింది. ట్రాప్ సమయంలో రూ.2 లక్షల లంచం సొమ్మును అధికారులు స్వాధీనం చేసుకున్నారు.అనంతరం నిందితుడిని అరెస్టు చేసి, వరంగల్‌లోని ఎస్‌పీఈ, ఏసీబీ కేసుల ప్రత్యేక న్యాయస్థానంలో హాజరుపరిచి జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించనున్నట్లు అధికారులు వెల్లడించారు.ఈ కేసు ప్రస్తుతం దర్యాప్తులో ఉందని, భద్రతా కారణాల దృష్ట్యా ఫిర్యాదుదారుడి వివరాలను గోప్యంగా ఉంచినట్లు ఏసీబీ పేర్కొంది.

RN NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక
గురువారం నవంబర్ 19, 2026

పేదల ముఖాల్లో చిరునవ్వులే లక్ష్యం : ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు.

- నూతన చేయూత పెన్షన్ల మంజూరు పత్రాల పంపిణీ.
- ప్రతి అర్హుడికి పెన్షన్ ఇప్పించే బాధ్యత నాది.
- నవంబర్ 19న ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ప్రారంభం.. ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల బీమా భరోసా.
- మణుగూరు అభివృద్ధికి వందల కోట్ల నిధులు.. ప్రతి పేద కుటుంబానికీ ఇందిరమ్మ ఇల్లు.

ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న నిరుపేదల ఆశలు నెరవేరుతున్నాయి.. అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ ఫలాలు అందించడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతోంది.. పేదల ముఖాల్లో చిరునవ్వులు చూడటమే తమ ప్రభుత్వ ఆశయమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాల అమలుకు పెద్దపీట వేస్తోందని పినపాక ఎమ్మెల్యే, ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్మన్ పాయం వెంకటేశ్వర్లు అన్నారు.
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మణుగూరు మండలంలో బుధవారం నూతన చేయూత పెన్షన్ల మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమం పండుగ వాతావరణంలో ఘనంగా నిర్వహించారు. మణుగూరు మండలం, మున్సిపాలిటీ పరిధిలో సుమారు వెయ్యి మంది నూతన లబ్ధిదారులకు పెన్షన్ మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఎన్నో ఏళ్లుగా పెన్షన్ల కోసం ఎదురుచూస్తున్న లబ్ధిదారుల ఆశలు నెరవేరడంతో కార్యక్రమ ప్రాంగణం ఆనందోత్సాహాలతో సందడిగా మారింది.

- అర్హత ఉండి పెన్షన్ రాకపోతే మళ్లీ దరఖాస్తు చేసుకోండి.

నూతన పెన్షన్లు మంజూరైనంత మాత్రాన ఇక పెన్షన్లు రావనే అపోహలు పెట్టుకోవద్దని ఎమ్మెల్యే సూచించారు. పేరులో చిన్నపాటి తప్పులు, ఆధార్ కార్డు సమర్పించకపోవడం లేదా ఇతర కారణాలతో అర్హత ఉన్నప్పటికీ పెన్షన్ రాని వారు నిరాశ చెందకుండా మరోసారి దరఖాస్తు చేసుకోవాలని కోరారు. తనకు, సంబంధిత అధికారులకు దరఖాస్తులు అందజేస్తే అర్హులైన ప్రతి ఒక్కరికీ పెన్షన్ మంజూరు చేయించేందుకు



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు.

- మహిళలకు రూ.5 లక్షల జీవిత బీమా భరోసా.

మాజీ ప్రధాని భారతరత్న ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా నవంబర్ 19న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సిద్ధిపేటలో ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని ప్రారంభించనున్నట్లు ఎమ్మెల్యే వెల్లడించారు. నవంబర్ 19 నుంచి డిసెంబర్ 19 వరకు దరఖాస్తులు స్వీకరించనున్నట్లు తెలిపారు.ఈ పథకం ద్వారా కుటుంబంలో నమోదైన సభ్యుడు అనారోగ్యంతో మరణించినా, ప్రమాదవశాత్తు ప్రాణాలు కోల్పోయినా ఆ కుటుంబానికి రూ.5 లక్షల జీవిత బీమా అందించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని తీసుకొస్తోందని వివరించారు. ధనిక, పేద అనే తేడా లేకుండా అన్ని కుటుంబాలు దరఖాస్తు చేసుకోవచ్చని, కుటుంబ పెద్దను కోల్పోయినప్పుడు ఆ కుటుంబంలోని పిల్లలు అనాథలుగా మారకుండా ఆర్థిక భరోసా కల్పించడమే ఈ పథకం ముఖ్య ఉద్దేశమని తెలిపారు. అన్ని కుటుంబాలు ఈ పథకంలో నమోదు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

- 10,450 కుటుంబాలకు జీరో విద్యుత్ బిల్లులు.

మణుగూరు మండలం, మున్సిపాలిటీ పరిధిలో మొత్తం 18,529 కుటుంబాలు ఉండగా, వాటిలో 10,450 కుటుంబాలకు ప్రతి నెలా 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ద్వారా జీరో బిల్లులు అందుతున్నాయని ఎమ్మెల్యే వెల్లడించారు. ఒక్కో కుటుంబానికి నెలకు సుమారు రూ.500 విద్యుత్ బిల్లు ఆదా అవుతుందని, ఏడాదికి రూ.6 వేల వరకు ఆర్థిక భారం తగ్గుతుందని వివరించారు.
అదేవిధంగా సుమారు 10 వేల కుటుంబాలకు రూ.500 గ్యాస్ సిలిండర్ పథకం ద్వారా లబ్ధి చేకూరుతోందని, ఇప్పటివరకు మణుగూరు మండలం, మున్సిపాలిటీ పరిధిలో సుమారు రూ.4 కోట్ల సబ్సిడీ లబ్ధిదారుల ఖాతాల్లో జమ అయినట్లు తెలిపారు.



500 మందికి కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ సాయం

ఆడబిడ్డల వివాహాలు పేద కుటుంబాలకు ఆర్థిక భారంగా మారకూడదనే ఉద్దేశంతో కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాల ద్వారా ఇప్పటివరకు మణుగూరు మండలం, మున్సిపాలిటీ పరిధిలో సుమారు 500 మంది లబ్ధిదారులకు ఆర్థిక సహాయం అందించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఆడబిడ్డల వివాహాలకు ప్రభుత్వం అండగా నిలుస్తోందని పేర్కొన్నారు.

- మణుగూరు మండలానికి 832 ఇందిరమ్మ ఇళ్లు.

ప్రతి పేద కుటుంబానికి సొంతింటి కల నెరవేర్చాలనే లక్ష్యంతో ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రభుత్వం అమలు చేస్తోందని ఎమ్మెల్యే తెలిపారు. పినపాక నియోజకవర్గానికి మొదటగా 3,500 ఇళ్లు మంజూరు కాగా, అవి సరిపోవని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో అదనంగా మరో వెయ్యి ఇళ్లు మంజూరు చేయించామని వివరించారు. దీంతో నియోజకవర్గంలో మొత్తం 4,500 ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు చేపడుతున్నట్లు వెల్లడించారు. మణుగూరు మండలానికి మొదటి విడతలో 832 ఇళ్లు మంజూరయ్యాయని, లబ్ధిదారులు నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేసుకోవాలని సూచించారు.మణుగూరు మండలంలో ఏ సమస్య ఉన్నా ప్రజలు నేరుగా తనను కలిసి దరఖాస్తులు అందజేయాలని, అభివృద్ధి విషయంలో ఎన్ని కోట్ల నిధులైనా తీసుకొచ్చి ప్రాంతాన్ని మరింత ముందుకు తీసుకెళ్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మణుగూరు మున్సిపల్ కమిషనర్, ఎంపీడీవో, 14 గ్రామపంచాయతీల సర్పంచులు, ఉపసర్పంచులు, మున్సిపాలిటీ వార్డు సభ్యులు, ప్రజాప్రతినిధులు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ఎంపీటీసీలు, జడ్పీటీసీలు తదితర ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

ప్రాథమిక పాఠశాలకు ప్రహరీ మంజూరు.



విద్యార్థుల భద్రత, పాఠశాల అభివృద్ధికి గ్రామపంచాయతీ పాలకవర్గం ప్రత్యేక చొరవ చూపుతోంది. పినపాక మండలం భూపాలపట్నం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలకు రూ.7 లక్షలతో ప్రహరీ గోడ నిర్మాణం మంజూరు చేయించినట్లు ఎంఈఓ నాగయ్య, సర్పంచ్ స్వప్న తెలిపారు.పాఠశాలను ఎంఈఓ నాగయ్య పరిశీలించి అక్కడి సమస్యలను సర్పంచ్ స్వప్న దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై సానుకూలంగా స్పందించిన సర్పంచ్ వెంటనే ప్రహరీ గోడ నిర్మాణానికి రూ.7 లక్షలు మంజూరు చేయించేందుకు కృషి చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ స్వప్న మాట్లాడుతూ.. వర్షాలకు పాఠశాల భవనం పైకప్పు నుంచి నీరు కారుతుండటంతో విద్యార్థులు, ఉపాధ్యాయులు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని గుర్తించి స్లాబ్ లీకేజీ మరమ్మతులు సైతం చేయించినట్లు తెలిపారు. గ్రామంలో విద్య, మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తామని పేర్కొన్నారు. గ్రామంలో ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకువస్తే వెంటనే స్పందించి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శిరీష, వార్డు సభ్యులు, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఎల్. రమణను మర్యాదపూర్వకంగా కలిసిన జమియత్ ఉలమా ప్రతినిధి బృందం



జగిత్యాల పట్టణానికి చెందిన జమియత్ ఉలమా ప్రతినిధి బృందం ఎమ్మెల్సీ ఎల్. రమణను జగిత్యాలలోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు.
ఈ సందర్భంగా పట్టణంలోని పలు ముఖ్యమైన సామాజిక అంశాలు, ప్రజా సమస్యలపై ఎమ్మెల్సీ ఎల్. రమణతో ప్రతినిధి బృందం చర్చించింది. అలాగే పట్టణంలో నెలకొన్న ప్రస్తుత పరిస్థితులు, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ప్రతినిధి బృందం వివరాలను ఎమ్మెల్సీ అడిగి తెలుసుకున్నారు.
ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ ఆసిఫ్, వసీం మహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

కార్తీక మాసం సందర్భంగా దివ్య క్షేత్రం భద్రాద్రి లో నవంబర్ 26న కాలేజ్ గ్రౌండ్స్ లో నిర్వహిస్తున్న కోటి దీపోత్సవం.లో భక్తులు అధిక సంఖ్యలోపాల్గొనండి

కార్తీక మాసం సందర్భంగా దివ్య క్షేత్రం భద్రాద్రిలో
బ్రహ్మశ్రీ సత్తినేపల్లి ఉమామహేశ్వరాచార్యుల ఆధ్వర్యంలో భద్రాచలం కాలేజ్ గ్రౌండ్స్ లో కోటి దీపోత్సవం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.
నవంబర్26వ తేదీ సాయంత్రం 5.00 గంటలనుండి కోటి దీపోత్సవ కార్యక్రమం ప్రారంభమవుతుందని ఉమామహేశ్వ రాచార్యులు తెలిపారు.
దివ్య క్షేత్రం భద్రాద్రిలో నిర్వహిస్తున్న కోటి దీపోత్సవంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని ఈశ్వరానుగ్రహంతో ఆయురారోగ్య ఐశ్వర్యాలతో వర్ధిల్లాలని ఉమామహేశ్వరా చార్య తెలిపారు.
లోక కళ్యాణార్థం నిర్వహిస్తున్న దైవ కార్యంలో భక్తులు కుటుంబ సమేతంగా అధిక సంఖ్యలో కోటిదీపోత్సవంలో భాగస్వామ్యం కావాలని గోదావరి నదీహారతి నిర్వాహకులు తెలిపారు.
సర్వేజనా సుఖినోభవంతు.

ముఖ్య అతిథిగా హాజరై చిన్నారి గగన లేఖ్య కు ఆశీస్సులు అందించిన యాగంటి మల్లిఖార్జునరావు

పల్నాడు జిల్లా మాచర్ల పట్టణంలోని మానుకొండ కళ్యాణ మండపంలో మార్కాపురం శ్రీనివాస్, జయలక్ష్మి దంపతుల ఏకైక కుమార్తె చిన్నారి గగనలేఖ్య పుష్పాలంకరణ వేడుక ఘనంగా నిర్వహించారు. ఈ వేడుక కు మాచర్ల పట్టణ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, మాచర్ల మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ యాగంటి మల్లిఖార్జునరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా చిన్నారి గగన లేఖ్య ను ఆప్యాయంగా



ఆశీర్వదించి, నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా గగన లేఖ్య కుటుంబ సభ్యులకు తన శుభాకాంక్షలు తెలియజేశారు.

సింగిరెడ్డిపల్లి ఇసుకలో గోల్‌మాల్ అనుమానాలు..?

- అనుమతులు ఒకచోట... తవ్వకాలు మరొకచోట...?
- 1.87 లక్షల క్యూబిక్ మీటర్ల ఇసుక.. లాభాలు ఎవరికి?
- అనుమతుల లెక్క ఒకటి.. ఇసుక నిల్వల లెక్క మరొకటా...?
- పంచాయతీ తీర్మానం నుంచి ఇసుక తరలింపు వరకు అధికారుల పర్యవేక్షణ ఏది..?

గోదావరి నదిలో ఇసుక పూడికతీత పేరుతో సాగుతున్న వ్యవహారం అనేక అనుమానాలకు తావిస్తోంది. ఒకవైపు సింగిరెడ్డిపల్లి గ్రామపంచాయతీ పరిధిలో సీతమ్మసాగర్ మల్టీపర్పస్ ప్రాజెక్టు ముంపు ప్రాంతంలో భారీ మొత్తంలో ఇసుక పూడికతీతకు ప్రభుత్వ సంస్థ ప్రతిపాదనలు సిద్ధం చేయగా.. మరోవైపు భూపతిరావుపేట ప్రాంతంలో ఇసుక డంపింగ్ జరుగుతోందన్న ఆరోపణలు స్థానికంగా చర్చనీయాంశంగా మారాయి. సింగిరెడ్డిపల్లి పేరుతో అనుమతులు, భూపతిరావుపేట వద్ద ఇసుక నిల్వలు, జానంపేట మీదుగా రవాణా జరుగుతోందన్న అనుమానాలు ఇప్పుడు పలు ప్రశ్నలను లేవనెత్తుతున్నాయి. అసలు పూడికతీత ఎక్కడ? ఇసుక నిల్వలు ఎక్కడ? తరలింపునకు అనుమతులు ఎవరిచ్చారు? గిరిజన సొసైటీకి దక్కాల్సిన ప్రయోజనాలు ఎవరికి చేరుతున్నాయి? అన్న అంశాలపై స్పష్టత రావాల్సి ఉంది.

- 1.87 లక్షల క్యూబిక్ మీటర్ల ఇసుకకు ప్రతిపాదన...!

తెలంగాణ మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ (టీజీఎండీసీ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రాజెక్ట్ అధికారి జి. శంకర్ 26-05-2026న సింగిరెడ్డిపల్లి గ్రామపంచాయతీ కార్యదర్శికి పంపిన లేఖలో కీలక విషయాలు వెల్లడయ్యాయి. సీతమ్మసాగర్ మల్టీపర్పస్ ప్రాజెక్టు గోదావరి నది ముంపు ప్రాంతంలో 93,750 చదరపు మీటర్ల విస్తీర్ణంలో 1,87,500 క్యూబిక్ మీటర్ల ఇసుక పూడికతీతకు సంబంధించిన ప్రతిపాదనను ఆ లేఖలో పేర్కొన్నారు. ఈ వ్యవహారంలో జిల్లా కలెక్టర్, డీఎల్ఎస్సీకి సంబంధించిన గత ఉత్తర్వులను కూడా ప్రస్తావించారు.ఇంత భారీ మొత్తంలో ఇసుక పూడికతీతకు సంబంధించిన వ్యవహారంలో గ్రామపంచాయతీ తీర్మానం కీలకంగా మారింది. టీజీఎండీసీ కి అనుకూలంగా తీర్మానం పంపించాలని ప్రాజెక్ట్ అధికారి గ్రామపంచాయతీ కార్యదర్శిని కోరినట్లు పత్రంలో స్పష్టంగా ఉంది.

- గిరిజన సొసైటీ పేరు.. రూ.146 ప్రస్తావన...!

ఈ పూడికతీత వ్యవహారంలో శ్రీ సమ్మక్క సారక్క మహిళా గిరిజన ఇసుక క్వారీ కార్మికుల సహకార సంఘం పేరును అధికారులు ప్రస్తావించారు. మద్దులగూడెం కేంద్రంగా నమోదైన ఈ సొసైటీకి సంబంధించిన వివరాలను జిల్లా సహకార అధికారి సమర్పించినట్లు లేఖలో పేర్కొన్నారు.అంతేకాకుండా ఒక్కో క్యూబిక్ మీటర్‌కు రూ.146 చొప్పున లాభాల పంపిణీకి సంబంధించిన ప్రస్తావన కూడా ఉంది. గిరిజనుల మధ్య లాభాలను సమానంగా పంపిణీ చేయాలని లేఖలో కోరారు.అయితే



ఇక్కడే అసలు ప్రశ్నలు మొదలవుతున్నాయి. ఈ రూ.146 ఏ ప్రాతిపదికన నిర్ణయించారు? మొత్తం 1,87,500 క్యూబిక్ మీటర్లకు వర్తిస్తుందా? సొసైటీ సభ్యులకు ఎంత మొత్తం అందుతుంది? ఇప్పటివరకు ఎంత చెల్లించారు? లాభాల పంపిణీకి సంబంధించిన పూర్తి ఒప్పందం ఏమిటి? అనే అంశాలు వెలుగులోకి రావాల్సి ఉంది.

- ఒకచోట పూడికతీత.. మరోచోట ఇసుక డంపింగ్...?

సింగిరెడ్డిపల్లి గ్రామ పరిధిలో పూడికతీతకు సంబంధించి అధికారిక పత్రాలు ఉండగా.. భూపతిరావుపేట ప్రాంతంలో భారీగా ఇసుక నిల్వలు ఉన్నాయన్న ఆరోపణలు మరో కోణాన్ని తెరపైకి తెస్తున్నాయి. ఇసుక రవాణాకు సంబంధించి జానంపేట మార్గం కూడా చర్చకు వస్తోంది.అయితే సింగిరెడ్డిపల్లి పూడికతీతకు సంబంధించిన ఇసుకే భూపతిరావుపేటలో నిల్వ చేస్తున్నారా? అక్కడి నిల్వలకు సంబంధించిన స్టాక్ రిజిస్టర్లు ఉన్నాయా? రవాణా చేసిన వాహనాల వివరాలు ఏమిటి? రవాణా పర్మిట్లు, ట్రాన్సిట్ పాసులు ఉన్నాయా? అనే అంశాలపై అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టాల్సిన అవసరం ఉంది.పూడికతీత ప్రాంతం ఒకచోట ఉండి, ఇసుక నిల్వలు మరోచోట కనిపిస్తే వాటి మధ్య సంబంధాన్ని అధికారిక రికార్డులతో నిర్ధారించాల్సి ఉంటుంది. అనుమతించిన పరిమాణానికి మించి ఇసుక తరలింపు జరిగిందా? అనుమతించిన ప్రాంతం వెలుపల నిల్వలు ఏర్పాటు చేశారా? అన్నది కూడా తేలాల్సి ఉంది.

- పీసా చట్టం పేరుతో గిరిజనులకు నిజంగా ప్రయోజనమా...?

టీజీఎండీసీ లేఖలో పీసా రూల్స్ , 2011లోని రూల్ 7ను ప్రస్తావించారు. షెడ్యూల్డ్ ప్రాంతాల్లో చిన్న తరహా ఖనిజాల వినియోగానికి స్థానిక గిరిజనులకు, పూర్తిగా స్థానిక ఎస్టీ సభ్యులతో ఏర్పడిన సొసైటీలకు సంబంధించిన అంశాలను పేర్కొన్నారు.గ్రామపంచాయతీ నిర్ణయం అంతిమమైనదని కూడా లేఖలో ప్రస్తావించారు. అయితే ఈ నిబంధనల ప్రకారం గ్రామసభ, గ్రామపంచాయతీకి ఉన్న అధికారాలు, సొసైటీకి పని అప్పగించే విధానం, లాభాల పంపిణీ వంటి అంశాలను అధికారులు బహిర్గతం చేయాల్సి ఉంది.గిరిజనుల పేరుతో సొసైటీ ఏర్పాటు చేసి, అసలు వ్యాపార ప్రయోజనాలు మరెవరికైనా చేరుతున్నాయా? సొసైటీ సభ్యులే ఇసుక పూడికతీత, రవాణా, విక్రయ వ్యవహారాల్లో భాగస్వాములుగా ఉన్నారా? లేక కేవలం కూలీ పనులకే పరిమితమవుతున్నారా? అన్నది విచారణతో తేలాల్సిన విషయం.

- పంచాయతీ తీర్మానం ఉందా...? అనుమతుల సంగతేంటి....?



టీజీఎండీసీ ప్రాజెక్ట్ అధికారి 26-05-2026న గ్రామపంచాయతీ కార్యదర్శికి పంపిన లేఖలో తీర్మానం పంపించాలని కోరడం స్పష్టంగా కనిపిస్తోంది. మరి ఆ తీర్మానం నిజంగా జరిగిందా? జరిగితే ఏ తేదీన జరిగింది? తీర్మానంలో ఎలాంటి షరతులు విధించారు? అనంతరం టీజీఎండీసీ కి తుది అనుమతులు జారీ అయ్యాయా? సొసైటీకి అధికారికంగా పని అప్పగించారా? అనే వివరాలు ప్రజలకు తెలియాల్సి ఉంది.అదేవిధంగా పూడికతీతకు సంబంధించిన మైనింగ్, పర్యావరణ, రవాణా, స్టాక్ యార్డుల అనుమతులను , పరిమాణాల కొలతలకు సంబంధించిన రికార్డులను కూడా పరిశీలించాల్సిన అవసరం ఉంది.

- అధికారుల తనిఖీలు ఎక్కడ...?

భారీ మొత్తంలో ఇసుక పూడికతీత ప్రతిపాదన ఉన్నప్పుడు సంబంధిత శాఖల పర్యవేక్షణ అత్యంత కీలకం. మైనింగ్, రెవెన్యూ, పంచాయతీరాజ్, జిల్లా సహకార శాఖలు, టీజీఎండీసీ అధికారులు సమన్వయంతో వ్యవహారాన్ని పర్యవేక్షించాలి.అనుమతించిన ప్రాంతంలోనే పూడికతీత జరుగుతోందా? ఎంత ఇసుక తవ్వారు? ఎంత రవాణా చేశారు? ఎక్కడ నిల్వ చేశారు? సొసైటీకి ఎంత ఆదాయం వచ్చింది? గిరిజన సభ్యులకు ఎంత లాభం పంపిణీ చేశారు? అనే వివరాలను ప్రజల ముందుంచాలి.

- విచారణ జరిపితేనే అసలు నిజాలు వెలుగులోకి....!

సింగిరెడ్డిపల్లి పూడికతీత ప్రతిపాదన, భూపతిరావుపేటలో ఇసుక నిల్వలపై వస్తున్న ఆరోపణలు, జానంపేట మార్గంలో రవాణాపై వ్యక్తమవుతున్న అనుమానాలన్నింటిపై జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా దృష్టి సారించాల్సిన అవసరం ఉంది. పూడికతీత అనుమతులు, గ్రామపంచాయతీ తీర్మానాలు, సొసైటీ ఒప్పందాలు, ఇసుక రవాణా పర్మిట్లు, స్టాక్ రిజిస్టర్లు, లాభాల పంపిణీ వివరాలను సమగ్రంగా పరిశీలిస్తేనే ఈ వ్యవహారంలో వాస్తవాలు బయటపడతాయి.గిరిజనుల అభివృద్ధి పేరుతో చేపడుతున్న ఇసుక పూడికతీతలో నిజమైన లబ్ధిదారులు గిరిజనులేనా? లేక వారి పేర్లు తెరపై ఉండగా వ్యాపార ప్రయోజనాలు మరెవరికైనా చేరుతున్నాయా? అన్న ప్రశ్నలకు సంబంధిత అధికారులు సమాధానం చెప్పాల్సిన సమయం ఆసన్నమైంది.

RNI NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక
గురువారం నవంబర్ 19, 2026

కొత్త సీజన్‌తో కాల్ మీ బే రెడీ



'బే ఈజ్ బ్యాక్' అంటూ బాలీవుడ్ హీరోయిన్ అనన్య పాండే 'కాల్ మీ బే' రెండో సీజన్‌తో ఓటీటీలో సందడి షురూ చేయడానికి సిద్ధమయ్యారు. ఈసారి ఆమెతోపాటు మరో నాయికగా శ్రుతి హాసన్ కూడా ఇందులో కనిపించనున్నారు. 'మళ్లీ అదరగొట్టేందుకు ఆమె వచ్చేసింది' అనే క్యాప్షన్‌తో ఇన్‌స్టాలో కొత్త సీజన్ విడుదల తేదీని ప్రకటించారు అనన్య. ఈ సిరీస్ డిసెంబరు 17 నుంచి అమెజాన్‌ప్రైమ్‌లో ప్రసారం కానుంది. ధర్మాటిక్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై కరణ్ జోహార్, అపూర్వ మెహతా నిర్మించిన ఈ సిరీస్‌కి కొలిన్ డి కున్హా దర్శకుడు. వీర్‌దాస్, విహాన్, వరుణ్ సూద్, లీసా మిశ్రా తదితరులు కీలక పాత్రధారులు. మొదటి సీజన్ విలాసవంతమైన జీవనశైలిని కోల్పోయి, సాధారణ స్థితి నుంచి నుంచి జీవితాన్ని ప్రారంభించే బే అనే ఆత్మవిశ్వాసం గల యువతి చుట్టూ తిరుగుతుంది. రెండో సీజన్ మాత్రం అక్కాచెల్లెళ్ల భావోద్వేగాలు, స్నేహం, గందరగోళాల నేపథ్యంతో ముస్తాబైనట్లు సిరీస్ వర్గాలు తెలిపాయి.

అంతరించిపోతున్న నాటకరంగం..

తెరపైకి మరో కొత్త కథ



1980ల నాటి గ్రామీణ నేపథ్యంలో రూపొందిన తాజా చిత్రం 'రంగస్థలం' విశ్వనాథ్ ప్రతాప్ దర్శకుడు. ఉదయ్ సద్దాల నిర్మించారు. సురేశ్ నాయుడు, అప్పారావు, పవన్ రమేశ్, వికాస్ చైతన్య, ప్రకాశ్, రఫీ తదితరులు ఈ సినిమాలో కీలక పాత్రలు పోషించారు. ఎన్‌ఎక్స్‌వై లోపెజ్ సంగీతం అందించారు. నవంబర్ 22న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. ప్రముఖ ఓటీటీ సంస్థ ఈటీవీ విన్ వేదికగా విడుదల కానుంది. తాజాగా ఈ విషయాన్ని తెలుపుతూ మేకర్స్ మూవీ పోస్టర్‌ని పంచుకున్నారు.

నాటక రంగంపై అమితమైన ప్రేమ ఉన్న సుందరం అనే రంగస్థల నటుడి చుట్టూ ఈ కథ సాగుతుంది. నాటకమే జీవితంగా భావించే అతడికి మారుతున్న కాలంతో పాటు సినిమాల ప్రభావం పెరగడం సవాలుగా మారుతుంది. ఈ క్రమంలో అంతరించిపోతున్న నాటక సంప్రదాయాన్ని కాపాడుకోవడానికి అతడు ఎలాంటి పరిస్థితులను ఎదుర్కొన్నాడు? కళపై తనకున్న నిబద్ధత కోసం సుందరం ఏం కోల్పోవాల్సి వచ్చింది అన్నది కథ.

చిరు లీక్స్... 'కాకా'లో సస్పెన్స్ రివీల్



అగ్ర కథానాయకుడు చిరంజీవి - బాబీ దర్శకత్వంలో రానున్న చిత్రం 'కాకా'. దీనికి సంబంధించిన ఓ ఆసక్తికర విషయాన్ని చిరంజీవి పరోక్షంగా లీక్ చేశారు. తాజాగా 'ఇట్లు అర్జున' సక్సెస్ మీట్‌కు వచ్చిన ఆయన .. స్టేజ్‌పై మాట్లాడుతూ అనస్వర రాజన్ పాత్ర గురించి హింట్ ఇచ్చారు.

"కాకా'లో అనస్వర అద్భుతంగా నటించింది. 'అనస్వర.. నువ్వేమైనా నీ పాత్ర గురించి మాట్లాడతావా?' తను మాట్లాడదు.. మాట్లాడలేదు. మాట్లాడడం ఆమెకు నచ్చదు. నేను చెప్పిన ఈ లైన్‌ను మీరు ఇంటికి వెళ్లాక బాగా గుర్తు చేసుకుని ఆలోచించండి. అప్పుడు అసలు విషయం ఏంటో అర్థమవుతుంది" అని నవ్వేశారు. చిరు ఆ మాట అనగానే 'సర్ మీరు సస్పెన్స్ లీక్ చేసేశారు' అన్నట్లు అనస్వర ఎక్స్‌ప్రెషన్ ఇచ్చింది. దీంతో ఈ చిత్రంలో మూగ అమ్మాయి పాత్రలో ఆమె నటిస్తారని ఎప్పటి నుంచో వస్తోన్న వార్తలకు బలం చేకూరింది. వచ్చే ఏడాది సంక్రాంతి కానుకగా జనవరి 13న 'కాకా' విడుదల కానుంది.

ఇక ఇదే ఈవెంట్‌లో దర్శకుడు వెంకీ కుడుముల గురించి చిరంజీవి చేసిన కామెంట్స్ కూడా నెట్టింట వైరల్ అవుతున్నాయి. వెంకీ కుడుములలో కామెడీ సెన్స్ బాగుంటుందని అది తనకు ఇష్టమని చిరంజీవి చెప్పారు. "నేను ఎవరినీ నాతో సినిమా చేస్తావా అని అడగలేదు. కానీ, వెంకీని అడిగాను. మంచి కథతో వస్తాను సర్ అన్నాడు. చాలా ఆశగా చకోర పక్షిలా ఎదురుచూశాను. ఇప్పటివరకూ రాలేదు. నాకు హ్యాండ్ ఇచ్చి. ఇప్పుడు 'ఇట్లు అర్జున'కు నిర్మాతగా అవతారం ఎత్తాడు" అని సరదాగా అన్నారు. 'నా ఇంటి తలుపులు కొంచెం తెరిచి ఉంచా.. మూసేయమంటే మూసేస్తా' అని చిరు అనగా.. 'నేను దూకి వచ్చి మీకు కథ వినిపిస్తా' అని వెంకీ కుడుముల అన్నారు. దీంతో వేదిక మొత్తం నవ్వులతో నిండిపోయింది.

ఇండియా జాయ్ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో తెలుగు చిత్ర పరిశ్రమ కృషి చేస్తుంది -



ఎఫ్‌డీసీ చైర్మన్ దిల్ రాజు

జన తెలంగాణ సినిమా

తెలంగాణ ప్రభుత్వండాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో ఇండియాజాయ్ -- చిత్రరంగ కార్యనిర్వాహక కమిటీ సమావేశాన్ని బుధవారం నాడు నిర్వహించింది. డిసెంబర్ 7 నుండి 13 వరకు హైదరాబాద్‌లోని భారత్ ఫ్యూచర్ సిటీలో ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ జరగనుంది. ఈ కార్యక్రమంలో భాగంగా నిర్వహించనున్న ఇండియాజాయ్ 2026కు ముందుగా తెలుగు చిత్ర పరిశ్రమను, ఏవీజీసీ-ఎక్స్‌ఆర్ పరిశ్రమను ఒకచోట చేర్చింది. ఈ క్రమంలో తెలుగు పరిశ్రమ నుంచి ఎఫ్‌డీసీ చైర్మన్ దిల్ రాజు, ప్రముఖ నిర్మాతలు సి. కళ్యాణ్, ప్రెసిడెంట్, ప్రొడ్యూసర్స్ కౌన్సిల్, డి. సురేష్ బాబు, ప్రెసిడెంట్, ఫిలిం ఛాంబర్, వి. ఎన్. ఆదిత్య, ప్రెసిడెంట్, డైరెక్టర్స్ అసోసియేషన్, డాక్టర్. మాదాల రవి, వైస్ ప్రెసిడెంట్, మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ (మా), హరీష్ శంకర్, రాహుల్ రవీంద్రన్, సాయి రాజేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో..

దిల్ రాజు మాట్లాడుతూ .. "ఇండియా జాయ్ గ్లోబల్ సమ్మిట్‌ని సక్సెస్ చేయడం సీఎం గారి ఆకాంక్ష. మా తెలుగు పరిశ్రమ ఈ సమ్మిట్‌ను విజయవంతం చేయడం కోసం సహకరిస్తుంది. అందులో భాగంగా మా పరిశ్రమలోని వివిధ విభాగాలను చెందిన ప్రముఖులందరూ కార్యక్రమానికి హాజరయ్యారు. తెలుగు చిత్ర సీమని గ్లోబల్ స్థాయికి తీసుకు రావాలని సీఎం గారు ప్రణాళికలు రచిస్తుండటం ఆనందంగా ఉంది. ఈ సమ్మిట్ సక్సెస్ చేయడానికి మా వంతుగా కృషి చేస్తామ' ని అన్నారు.

సురేష్ బాబు మాట్లాడుతూ .. "చెన్నై నుంచి హైదరాబాద్‌కి ఇండస్ట్రీ షిఫ్ట్ అయింది. ఇక్కడి ప్రభుత్వాలు తెలుగు సినిమా పరిశ్రమను ఎప్పుడూ సపోర్ట్ చేస్తూనే ఉన్నాయి. గ్లోబల్ లెవెల్‌కి మన పరిశ్రమను తీసుకు వెళ్లాలని ప్రస్తుత ప్రభుత్వం ఆలోచనలు చేస్తుండటం ఆనందంగా ఉంది' అని అన్నారు.

ఇండియా జాయ్‌లో కార్యక్రమంలో భాగంగా లక్షకు పైగా అతిథులు పాల్గొన్నారు. నెట్‌ఫ్లిక్స్, డిస్నీ, సోనీ, అడోబ్, డినెగ్, ఈఏ స్పోర్ట్స్, యుబిసాఫ్ట్, అన్నపూర్ణ స్టూడియో, రామోజీ ఫిల్మ్ సిటీ ఇతర గ్లోబల్ బ్రాండ్‌లకు సంబంధించిన ప్రతినిధులు విచ్చేశారు. ఈ కార్యక్రమం వందకు పైగా గ్లోబల్ ఇన్వెస్టర్స్, ఓటీటీ ప్లాట్‌ఫామ్స్, ఇంటర్నేషనల్ స్టూడియోలను ఒక చోటకు చేర్చింది. ఈ ఇండియా జాయ్‌లో భాగంగానే వీఎఫ్ఎక్స్ సమ్మిట్, కామిక్ కాన్, ఇండీ గేమ్ ఉత్సవ్, ఓటీటీ పల్స్, ది ఇండీవుడ్ ఫిల్మ్ మార్కెట్, ది ఇండియన్ ఫిల్మ్ కాంక్లేవ్ అండ్ ది హైదరాబాద్ ఏఐ ఫిల్మ్ ఫెస్టివల్ వంటి కార్యక్రమాలు కూడా జరగున్నాయి.

అంతే కాకుండా డిసెంబర్ 8న రెడ్ కార్పెట్ ఈవెంట్, డిసెంబర్ 9న కాన్సర్ట్ ఎరీనా ఈవెంట్‌ని ఆస్కార్ గ్రహీత ఎంఎం కీరవాణి ప్రారంభించనున్నారు. ప్రభుత్వ అధికారులు, సినీ ప్రముఖుల సమక్షంలో ఈ కార్యక్రమం ఘనంగా నిర్వహించనున్నారు.

ఘనంగా "వ్యూ" సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్, ఈ నెల 20న శ్రీ లక్ష్మీ పిక్చర్స్ ద్వారా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు వస్తున్న మూవీ

జన తెలంగాణ సినిమా



పూజా రెడ్డి ప్రధాన పాత్రలో నటించిన సినిమా "వ్యూ". ఈ సినిమాకు ది పాయింట్ ఆఫ్ వ్యూ అనేది ట్యాగ్ లైన్. ఈ సినిమాలో ప్రదీప్, సోనియా ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రాన్ని మాస్టర్ కార్తికేయ సమర్పణలో పరవాణి చలనచిత్ర, ప్రచుర కాంటెంట్ అగ్రిగేటర్స్ బ్యానర్స్ పై సత్య చౌదరి నిర్మిస్తున్నారు. మహేశ్ కాంపెల్లి దర్శకత్వం వహిస్తున్నారు. ఈ సినిమాను ఈ నెల 20న శ్రీ లక్ష్మి పిక్చర్స్ ద్వారా బాపిరాజు గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు తీసుకొస్తున్నారు. మంగళవారం సాయంత్రం హైదరాబాద్ లో ఈ చిత్ర ప్రీ రిలీజ్ ఈవెంట్ ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో

నటి సోనియా మాట్లాడుతూ - మా మూవీ ట్రైలర్ మీకు నచ్చిందని ఆశిస్తున్నాను. నేను ఎన్నో ఆడిషన్స్ కు వెళ్లాను. మంచి అవకాశం కోసం చూస్తున్న టైమ్ లో "వ్యూ" సినిమాలో ఆఫర్ దక్కింది. ఈ చిత్రంలో నటించే అవకాశం కల్పించిన మా డైరెక్టర్, ప్రొడ్యూసర్ కు థ్యాంక్స్. ఒక మంచి క్యారెక్టర్ లో ప్రేక్షకుల్ని ఆకట్టుకుంటానని నమ్ముతున్నా. చిత్ర పరిశ్రమలో కెరీర్ ఎంచుకునేందుకు నన్ను ఎంకరేజ్ చేసిన మా పేరెంట్స్ కు థ్యాంక్స్. మా వ్యూ మూవీని ప్రతి ఒక్కరూ చూసి సపోర్ట్ చేయాలని కోరుకుంటున్నా. అన్నారు.

యాక్టర్ ప్రదీప్ మాట్లాడుతూ - "వ్యూ" సినిమా నాకు ఫస్ట్ మూవీ. ఈ చిత్రంలో నటించే క్రమంలో డైరెక్టర్ మహేశ్ గారు చాలా ఫ్రీడమ్ ఇచ్చారు. ఆయన సపోర్ట్ తో నా క్యారెక్టర్ ను బాగా పర్ ఫార్మ్ చేశానని నమ్ముతున్నాను. కొత్త తరహా కంటెంట్ తో మిమ్మల్ని ఆద్యంతం ఆకట్టుకునేలా మా సినిమా ఉండబోతోంది. ఈ నెల 20న థియేటర్స్ కు వెళ్లి మా సినిమా చూడాలని కోరుతున్నా. అన్నారు.

హీరోయిన్ పూజా రెడ్డి మాట్లాడుతూ - "వ్యూ" సినిమాలో నటించే అవకాశం రావడం నా అదృష్టంగా భావిస్తున్నా. ఇది లేడీ ఓరియెంటెడ్ మూవీ. ఇలాంటి స్ట్రాంగ్ రోల్ నాకు కెరీర్ ప్రారంభంలోనే దక్కడం సంతోషంగా ఉంది. ఈ క్యారెక్టర్ లో నేను పర్ ఫార్మ్ చేయగలను అని నమ్మి అవకాశం ఇచ్చిన మా డైరెక్టర్, ప్రొడ్యూసర్ కు థ్యాంక్స్ చెబుతున్నా. ట్రైలర్ లో ఎంత ఎనర్జీ ఉందో మీరు చూశారు. సినిమాలోనూ అంతే ఎనర్జీ ఉంటుంది. మా మూవీ సక్సెస్ మీట్ లో మరింత మాట్లాడుతాను. అన్నారు.

ప్రొడ్యూసర్ సత్య చౌదరి మాట్లాడుతూ - నేను ఈ సినిమా చేసి ప్రొడ్యూసర్ గా మీ ముందు ఉన్నానంటే కారణం మా డైరెక్టర్ మహేశ్. ప్రతి క్రాఫ్ట్ ను ఆయనే దగ్గరుండి చూసుకుంటా మంచి సినిమా చేశాడు. మా బాపిరాజు గారు సినిమాను రిలీజ్ చేసేందుకు రావడం సంతోషంగా ఉంది. శ్రీ లక్ష్మీ పిక్చర్స్, ప్రచుర కంటెంట్ అగ్రిగేటర్స్ బ్యానర్స్ నాకు సపోర్ట్ గా నిలిచాయి. నన్ను ఆదరించింది కళామతల్లి. ఆ తల్లి ఆదరణకు కృతజ్ఞతగా ఒక మంచి ఫీమేల్ ఓరియెంటెడ్ మూవీ చేశాను. మీ అందరికీ నచ్చుతుందని ఆశిస్తున్నా. మీ ఫ్యామిలీతో కలిసి మా సినిమాను చూడండి. అన్నారు.

డిస్ట్రిబ్యూటర్ బాపిరాజు మాట్లాడుతూ - ఈ ఏడాది తెలుగు చిత్ర పరిశ్రమకు విజయవంతంగా కొనసాగుతోంది. చాలా సినిమాలు హిట్ అవుతున్నాయి. డబ్బింగ్ చిత్రాలను కూడా ప్రేక్షకులు ఆదరిస్తున్నారు. మంచి కంటెంట్ ఉన్న సినిమా కాబట్టే వ్యూ చిత్రాన్ని మేము రిలీజ్ చేస్తున్నాం. ఈ సినిమా చూసిన వారు వందమందికి బాగుందని చెబుతారు. అంటే ఒక టికెట్ కొన్న వాళ్లు వందమందితో టికెట్ కొనేలా చెబుతారు. దర్శకుడు మహేశ్ లో దర్శకేంద్రుడు రాఘవేంద్రరావు, దర్శకరత్న దాసరి నారాయణరావు ఇద్దరూ ఉన్నారు. ఆయనతో నేను ఒక మూవీ చేయాలనుకుంటున్నా. మా సినిమాను ఈ నెల 20న థియేటర్స్ లో చూడండి. అన్నారు.

డైరెక్టర్ మహేశ్ కాంపెల్లి మాట్లాడుతూ - ఈ కథ మా ప్రొడ్యూసర్ గారికి చెబితే ఆయనకు నచ్చి నా దగ్గరున్న బడ్జెట్ ఇది అన్నారు. ఇది చాలు అని చెప్పి సినిమా స్టార్ట్ చేశాం. నేను ఎవరి దగ్గరా దర్శకత్వ శాఖలో పనిచేయలేదు. సినిమా మీద ఉన్న ప్యాషన్ తో సాధ్యమైనంత బెస్ట్ టెక్నీషియన్స్ ను తీసుకున్నాను. ప్రతి ఒక్కరికీ ఒక వ్యూ ఉంటుంది. ఈ కథ నా వ్యూ పాయింట్ లో నుంచి చెప్పింది. ఒక మంచి సినిమా చేశానని మాత్రం గర్వంగా చెప్పగలను. నా సినిమాలన్నీ మనం నిజంగా చూసినట్లు, మన ఇంట్లో, పొరుగింట్లో జరిగినట్లు ఉంటాయి. ఈ సినిమా కూడా అలాంటి ఫీల్ ను కలిగిస్తుంది. నేను డైరెక్టర్ గా కంటే ఒక మంచి స్టోరీ టెల్లర్ గా పేరు తెచ్చుకోవాలని ఆశిస్తున్నా. అన్నారు.

ఈ కార్యక్రమంలో ఇతర చిత్ర యూనిట్ సభ్యులు పాల్గొన్నారు.

నటీనటులు - పూజా రెడ్డి, ప్రదీప్, సోనియా, తదితరులు
టెక్నీషియన్స్
ఎడిటర్ - లక్ష్మి
డీవోపీ - ధర్మ జి.జి
లిరిక్స్ - మహేశ్ కాంపెల్లి
బీజీఎం - శరవణ
మ్యూజిక్ - అర్జున్
ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ - లక్ష్మి నారాయణ
రిలీజ్ - శ్రీ లక్ష్మి పిక్చర్స్ (బాపిరాజు)
ప్రొడ్యూసర్ - సత్య చౌదరి
స్క్రిప్ట్, డైరెక్షన్ - మహేశ్ కాంపెల్లి
పీఆర్ఓ - సతీష్.కె.

యువ దర్శకులు.. రచయితల ప్రతిభతోనే థియేటర్లు కళకళ!



"చిత్ర పరిశ్రమని పరిశీలిస్తే రెండేళ్లుగా కొత్తదనం ఉన్న సినిమాలు ఆదరణకు నోచుకుంటున్నాయి. చిత్రసీమ కొత్త ప్రతిభతో కళకళలాడుతోంది. అందుకు కారణం యువ రచయితలు, దర్శకులే. అనుభవం ఉన్న అగ్ర దర్శకులు పరిశ్రమకు గౌరవం తీసుకొచ్చారేమో కానీ... ప్రేక్షకులు మళ్లీ థియేటర్లకు రావడానికి కారణం మాత్రం యువ దర్శకులే" అన్నారు అగ్ర కథానాయకుడు చిరంజీవి. ఆయన ముఖ్య అతిథిగా మంగళవారం రాత్రి హైదరాబాద్‌లో 'ఇట్లు అర్జున' విజయోత్సవం జరిగింది. అనీష్ కథానాయకుడిగా పరిచయమైన చిత్రమిది. అనస్వర రాజన్ కథానాయిక. మహేశ్ ఉప్పల దర్శకుడు. వెంకీ కుడుముల నిర్మాత. అక్కినేని నాగార్జున సమర్పకులు. ఇటీవలే ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకొచ్చింది.

విజయోత్సవాన్ని ఉద్దేశించి చిరంజీవి మాట్లాడుతూ "కథానాయకుడు అనీష్ చాలా అదృష్టవంతుడు. పరిశ్రమలోని పలువురు హీరోలు ఏదో ఒక విధంగా ఈ చిత్రానికి సహకారం అందించారు. ఐదారేళ్లుగా థియేట్రికల్ అనుభూతినిచ్చే సినిమాలే తప్ప చిన్న సినిమాలకు ఆదరణ కానీ, వాటిని చూడాలనే ఉత్సుకత కానీ కనిపించేది కాదు. కానీ ఈమధ్య యువతరం గొప్ప ప్రతిభని చాటుతూ థియేటర్లని కళకళలాడిస్తోంది. 'ఇట్లు అర్జున' వెనకున్న యువ బృందానికి నా అభినందనలు. లోపమున్న హీరో పాత్రలతో నాగార్జున 'గీతాంజలి', రామ్‌చరణ్ 'రంగస్థలం', అఖిల్ 'లెనిన్', సూర్య 'సీన్', నేను 'పున్నమినాగు' చేశాం. కానీ తొలి సినిమాతోనే అలాంటి పాత్ర చేసే అవకాశం రావడం అనీష్ అదృష్టం. వెంకీ కుడుముల దర్శకుడిగా నా దగ్గరకు ఓ మంచి కథతో వస్తానని చెప్పాడు. కానీ, ఈ సినిమాతో నిర్మాత అవతారమెత్తాడ"న్నారు.

అక్కినేని నాగార్జున మాట్లాడుతూ "నేను సమర్పించిన ఈ సినిమా విజయం సాధించడం చాలా సంతోషంగా ఉంది. రామ్‌చరణ్ నన్ను అన్న అని పిలుస్తాడు. మా అబ్బాయి అఖిల్ ఏమో చిరంజీవిని పెదనాన్న అని పిలుస్తాడు. నేను ఇప్పుడు ఆయన్ని ఏమని పిలవాలో నాకు అర్థం కావడం లేదు. నేను కూడా అన్న అనే పిలుస్తా (నవ్వుతూ). ఆయన ఇక్కడకు రావడం, అనీష్‌ని ఆశీర్వదించడం చాలా సంతోషంగా ఉంది" అన్నారు. ఈ కార్యక్రమంలో చిత్రబృందం పాల్గొంది.

Published at H.NO. 1-107/3, PALAKURTHIVILLAGE, RAMAGUNDAM DIST, KARIMNAGAR TELANGANA Editor: R. CHAITANYA, RNI NO. TELTEL/2014/61071 Cell: 9701676775